V3 NEWS

www.vishvambhara.com
తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

శుక్రవారం
08-11-2024

సంపుటి : 01 । సంచిక : 186 । పేజీలు : 12 । వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్







VASAVI GROUP
You dream. We deliver.
3 DECADES OF TRUST
ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
అంకిత భావంతో కూడుకున్న మీ సమర్థ
నేతృత్వం లో మన తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుతో
అగ్రగామిగా వెలుగొందాలని ఆకాంక్షిస్తున్నాను.
శ్రీమతి కల్వ సుజాత గుప్త గారికి
(తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తు)
కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా హార్థిక శుభాకాంక్షలు
YERRAM VIJAY KUMAR
CMD, Vasavi Group
4510 Apartments Built | 17 Commercial Projects | 30 Residential Projects | 8 Million sq.ft. Built | 25,000+ Happy Residents
THINK HYDERABAD. THINK VASAVI GROUP.
VASAVI avasa Luxury Villas KOMPALLY
VASAVI METROPOLIS UPPAL
VASAVI SAROVAR KUKATPALLY - HITEC CITY
VASAVI CROWN EAST UPPAL
VASAVI SKYLA LUXURY LIVING HITEC CITY
ATLANTIS NARSINGI
VASAVI ANANDA NILAYAM L.B. NAGAR
VASAVI SKY CITY GACHIBOWLI CIRCLE
VASAVI GP WATER FRONT WIPRO CIRCLE
VASAVI BUILDOX Bhuvi PREMIUM GATED COMMUNITY KOMPALLY
VASAVI URBAN BACHUPALLY
+91 90191 00099 | www.thevasavigroup.com
RESIDENTIAL | COMMERCIAL | RETAIL | IT PARKS | OPEN PLOTS
Member of CREDAI HYDERABAD
NAREDCO TELANGANA
Scan to Download All Project Brochures

www.vishvambhara.com
తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

శుక్రవారం
08-11-2024

సంపుటి : 01 | సంచిక : 186 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD



# 18 నుంచి బీసీ కమిషన్ బహిరంగ విచారణ

- బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్‌తో సమావేశమైన ప్రత్యేక కమిషన్ ఛైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు
- అధ్యయన వివరాలపై ఆరా
- సర్వేకు సహకరించాలని ప్రజలకు వినతి



**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్రంలో వెనుకబడిన కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు బీసీ కమిషన్ ఈ నెల 18వ తేదీ నుంచి బహిరంగ విచారణలు తిరిగి ప్రారంభించనుంది. తొలుత అక్టోబరులో జారీ చేసిన షెడ్యూలు ప్రకారం అక్టోబరు 28 నుంచి నవంబరు 13 వరకు ఉమ్మడి జిల్లాలు, కమిషన్ కార్యాలయంలో అన్ని వర్గాలతో విచారణలు నిర్వహించాల్సి ఉంది. హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ వేసింది. అయితే, అప్పటికే బీసీ కమిషన్ ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల్లో బహిరంగ విచారణలు పూర్తిచేయగా... మిగిలిన జిల్లాల్లో ఈ ప్రక్రియను నిలిపివేసింది. తాజాగా నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల్లో ఈ నెల 18 నుంచి 26వ తేదీ వరకు విచారణలు నిర్వహించాలని నిర్ణయించింది. బహిరంగ విచారణ సమయంలో కమిషన్ దృష్టికి వచ్చిన వివిధ అంశాలను ప్రభుత్వానికి తెలపనుంది. ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించి, తమ వివరాలు నమోదు చేయాలని కమిషన్ కోరింది. నిజామాబాద్ జిల్లాలో గ్రామాభివృద్ధి కమిటీలు బీసీ కులాల వారిని సామాజికంగా బహిష్కరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ కమిషన్ పేర్కొంది. ఆ కమిటీలపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డీజీపీకి లేఖ రాయనుంది. బోగస్ కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన వారిపైనా చర్యలు తీసుకోవాలని కోరనుంది.

అధ్యయన వివరాలు తెలుసుకున్న ప్రత్యేక కమిషన్

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి గత, ప్రస్తుత కమిషన్లు చేసిన అధ్యయన వివరాలను కొత్తగా ఏర్పాటైన ప్రత్యేక కమిషన్ తెలుసుకుంది. పొరుగు రాష్ట్రాల కమిషన్లు.. రిజర్వేషన్ల ను ఎలా ఖరారు చేశాయి? ప్రస్తుత పరిస్థితులు, ఇతర వివరాలు అడిగింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై ఏర్పాటైన బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలోని ప్రత్యేక కమిషన్.. బుధవారమిక్కడ తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్, సభ్యులు జయప్రకాష్, సురేందర్, బాలలక్ష్మిలను కలిసింది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి అందుబాటులో ఉన్న సమాచారంపై ఆరా తీసింది. అంతకుముందు ప్రత్యేక కమిషన్ ఛైర్మన్‌గా బూసాని వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. సంక్షేమభవన్ నాలుగో అంతస్తులో కమిషన్ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా నివేదిక తయారు చేస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ప్రత్యేక కమిషన్ కార్యదర్శిగా బి.సైదులు బాధ్యతలు తీసుకున్నారు.

### సర్వేలో అంతా పాల్గొనాలి: మంత్రి సీతక్క

రాష్ట్రంలో ప్రారంభమైన కులగణన సర్వేలో ప్రజలంతా పాల్గొనాలని, ఊరూరా ఉత్సాహంగా, ఉద్యమంగా కార్యక్రమం సాగాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క ఆకాంక్షించారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ దేశంలో కులగణనకు మొదటి అడుగు తెలంగాణలో పడిందని, దీంతో ప్రజల స్థితిగతులు తెలుస్తాయని చెప్పారు. ప్రతీ ఒక్కరు తమ సామాజిక, ఆర్థిక, రాజకీయ వివరాలను నమోదు చేసుకోవాలని, తద్వారా అన్ని రంగాల్లో అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని సీతక్క తెలిపారు.










www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
శుక్రవారం
08-11-2024
సంపుటి : 01 | సంచిక : 186 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్







సచివాలయానికి మరమ్మతులు 6

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి



**నేటి చికెన్ ధరలు**

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 120 | ₹ 142 |
| **స్కిన్** | **స్కిన్ లెస్** |
| ₹ 206 | ₹ 234 |

## నేడు సీఎం రేవంత్ మూసీ పునరుజ్జీవ
# సంకల్ప యాత్ర

### సంగెం నుంచి భీమలింగం వరకు పాదయాత్ర

### పుట్టిన రోజు సందర్భంగా యాదాద్రి ఆలయ సందర్శన



**విశ్వంభర, హైదరాబాద్:** తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం యాదాద్రి వెళ్లనున్నారు. ఉదయం 9 గంటలకు యాదాద్రి చేరుకొని లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోనున్నారు. అనంతరం యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై సీఎం సమీక్షించనున్నారు. సమీక్ష అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు రోడ్డు మార్గంలో సంగెం బయల్దేరుతారు. సంగెం నుంచి సీఎం మూసీ నది పునరుజ్జీవ సంకల్ప యాత్ర చేపట్టనున్నారు. సంగెం నుంచి భీమలింగం వరకు దాదాపు 2.5కి.మీ పాదయాత్ర చేయనున్నారు. అక్కడి నుంచి తిరిగి ధర్మారెడ్డిపల్లి కెనాల్ కట్ట వెంబడి సంగెం - నాగిరెడ్డిపల్లి రోడ్డు వరకు పాదయాత్ర చేస్తారు.పాదయాత్రలో భాగంగా మూసీ పునరుజ్జీవ సంకల్ప రథంపై నుంచి ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. అనంతరం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు.

**దూకుడే నైజం.. విజయమే గమ్యం**
తన మార్క్ రాజకీయంతో దూసుకుపోతున్న సీఎం రేవంత్ రెడ్డి 12

## ట్రంప్ కేబినెట్‌లో భారత సంతతి వ్యక్తులకు కీలక పదవులు

### 20న అమెరికా అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేయనున్న ట్రంప్



**ఢిల్లీ:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన డొనాల్డ్ ట్రంప్.. జనవరి 20వ తేదీన అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే దీనికి ఇంకా రెండు నెలల సుదీర్ఘ సమయం ఉంది. **మిగతా6లో...**



6

త్వరలో ఆటంబాంబు
## పేలబోతోంది
రూ.55 కోట్లు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాయో తేలుస్తాం

జైలుకెళ్లేందుకైనా
## సిద్ధమే



6

ఫార్ములా-ఈ కారు రేస్ వ్యవహారం నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్య






# జైలుకెళ్లేందుకైనా సిద్ధమే

- జైల్లో యోగా చేసి పాదయాత్రకు సిద్ధపడతా!
- ఎన్ని కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటా
- ఫార్ములా-ఈ కారు రేస్ వ్యవహారం నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలు
- రూ.లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చినందుకు కేసు పెడతారా అంటూ ప్రశ్న



విశ్వంభర, హైదరాబాద్: ‘‘ రాష్ట్రానికి రూ. లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చినందుకు నాపై కేసు పెడతారా?’’ అని బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్ని కేసులు పెట్టినా.. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటానని చెప్పారు. ఫార్ములా-ఈ కారు రేస్ వ్యవహారంలో ఒప్పందం కుదరడానికి ముందే నిధులు చెల్లించడం.. అందులోనూ నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కరెన్సీ రూపంలో ఇవ్వడంపై విచారణ వేగవంతమైన నేపథ్యంలో ఆయన స్పందించారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు.

‘‘జైలుకెళ్లేందుకైనా నేను సిద్ధమే. జైల్లో పెడితే యోగా చేసి.. పాదయాత్రకు సిద్ధపడతా. రాజ్‌భవన్‌లో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటవుతున్నాయి. ఆ రెండు పార్టీలు ఒక్కటై బీఆరెస్‌ను ఖతం చేసేందుకు యత్నిస్తున్నాయి. నన్ను విచారించేందుకు అనుమతివ్వడం గవర్నర్ విచక్షణపై ఆధారపడి ఉంటుంది. నాపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపడితే ఎదుర్కొంటా. విశ్వనగరాల సరసన హైదరాబాద్‌ను చేర్చాలనే ఉద్దేశంతోనే ఫార్ములా-ఈ కారు రేసింగ్‌ను ఏర్పాటు చేశాం. ఫార్ములా-1 రేసింగ్‌ను నిర్వహించేందుకు అనేక దేశాలు పోటీ పడతాయి. అయితే, దానిని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు నిర్వాహకులు అంగీకరించకపోవడంతో ఫార్ములా-ఈ రేసింగ్‌కు మొగ్గు చూపాం. ఫార్ములా-1 రేసింగ్ తొలిసారి 1946లో జరిగింది. ఈ రేస్ నిర్వహణకు అనేక దేశాలు పోటీపడతాయి. భారత్‌లో ఫార్ములా-1 రేసింగ్ నిర్వహించాలని 2003లోనే చంద్రబాబు ఆశించారు. కానీ, నిర్వాహకులు సుముఖత చూపించకపోవడంతో సాధ్యం కాలేదు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత మళ్లీ నేను వాళ్లతో మాట్లాడాను. అయినా ప్రయోజనం లేకపోయింది. అందుకే ఎలక్ట్రిక్ వాహనాలతో నిర్వహించే ఫార్ములా-ఈ కారు రేసింగ్ నిర్వహించాం. 1984లో ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు దిల్లీలో జరిగాయి. వాటి కోసం రూ.70,608 కోట్లు ఖర్చు చేశారు. అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు ప్రభుత్వాలు ఖర్చు చేయడం సర్వసాధారణం. కామన్వెల్త్ క్రీడల కోసం ఒరిజినల్ కాస్ట్ కంటే 100 రెట్లకుపైగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేసింది. దాంతో పోల్చుకుంటే ప్రస్తుతం నిర్వహణ వ్యయం దాదాపు పది.. పదిహేను రెట్లు పెరుగుతుంది. కానీ, ఓ మంచి ఉద్దేశంతో హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేస్ నిర్వహిస్తే.. దానిపై ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాద్ధాంతం చేస్తోంది. రేసు రద్దు చేసినందుకు రేవంత్‌రెడ్డి, సంబంధిత శాఖలపై కేసు పెట్టాలి. మేం బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేస్తే.. రేవంత్‌రెడ్డి బ్యాడ్ ఇమేజ్ తెస్తున్నారు. మేఘా కృష్ణారెడ్డి ఇంటిపైకి ఏసీబీని పంపే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా? సుంకిశాల ఘటనలో అవినీతి కేసు పెట్టాల్సి వస్తే కృష్ణారెడ్డిపై పెట్టాలి. రూ.80 కోట్లు నష్టం జరిగిందని అధికారులు నివేదిక ఇచ్చారు. అంతమేర ప్రభుత్వానికి నష్టం చేసిన మేఘాను బ్లాక్ లిస్టులో పెట్టే దమ్ముందా?’’ అని కేటీఆర్ ప్రశ్నించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

- సీఎంను ఆశీర్వదించేలా ప్రజలు పూజలు చేయాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రెసిడెన్షియల్, అమ్మ ఆదర్శ పాఠశాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలతోపాటు, మెస్ ఛార్జీలు పెంచిన సందర్భంగా హాస్టళ్లలోనూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఆశీర్వదించేలా ప్రజలంతా పూజలు చేయాలని పొన్నం విజ్ఞప్తి చేశారు.

## సచివాలయానికి మరమ్మతులు

- ప్రధాన గేట్లు, రోడ్లలో కీలక మార్పులు
- తూర్పువైపు ఉన్న బాహుబలి గేటును శాశ్వతంగా మూసివేయాలని నిర్ణయం

**విశ్వంభర, హైదరాబాద్:** సచివాలయంలో ప్రధాన గేట్లు, రోడ్లలో కీలక మార్పులు చేస్తున్నారు. తూర్పు వైపు ఉన్న బాహుబలి గేటుగా పిలిచే ప్రధాన గేటును శాశ్వతంగా మూసివేయాలని నిర్ణయించారు. ఈశాన్యం వైపు ఇప్పుడున్న గేటు పక్కన మరోగేటు నిర్మించనున్నారు. సుమారు 3 కోట్ల 20 లక్షల రూపాయలతో మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సచివాలయానికి ప్రస్తుతం నాలుగు వైపుల ప్రధాన గేట్లు ఉన్నాయి. తూర్పు వైపు లుంబినీ పార్క్ ఎదురుగా ఉన్న బాహుబలి గేటు నుంచి కేసీఆర్ రాకపోకలు జరిపే వారు. ఆ గేటు నుంచి సచివాలయం లోపల ప్రధాన ద్వారం వరకు రాకపోకలు కొంతకాలంగా నిలిపివేశారు. ఆ మార్గంలోనే తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు చుట్టూ లాన్, ఫౌంటెయిన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇక తూర్పు గేటును శాశ్వతంగా మూసివేయనున్నారు. పశ్చిమాన మింట్ కాంపౌండ్ వైపున ఉన్న మూడో గేటును కొన్ని సందర్భాల్లో తక్కువగా ఉపయోగిస్తున్నారు. అటువైపు ఎలాంటి మార్పులు చేయడం లేదు. ప్రధాన రహదారి వైపు ఉండే సౌత్-ఈస్ట్ గేటు నుంచి సచివాలయం సిబ్బంది, సాధారణ ప్రజల రాకపోకలు యథావిధిగా కొనసాగుతాయి. ముఖ్యమంత్రి, మంత్రులు, సీనియర్ అధికారులు ప్రస్తుతం ఈశాన్యం వైపు గేటును ఉపయోగిస్తున్నారు. ఆ గేటు పక్కనే మరో గేటు నిర్మించనున్నారు. ఒక గేటు నుంచి లోనికి వెళ్లి మరో గేటు నుంచి బయటుకు వేళ్లేలా ప్రణాళిక చేశారు. వాస్తుతో పాటు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కోసం : ఈశాన్యం, ఆగ్నేయం గేట్లను కలుపుతూ ఒక రోడ్డు కూడా నిర్మిస్తున్నారు. వాస్తుతో పాటు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తున్న కారణంగా ఈ మార్పులు చేర్పులు చేస్తున్నట్లు తెలుస్తోంది. సచివాలయం నిర్మాణం తరువాత ఇలా మార్పులు చేయడం ఇదే తొలిసారి. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం పాత భవనాలను కూల్చి వేసి కొత్త సచివాలయంను నిర్మించింది. 28 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ బిల్డింగ్‌ను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఏడాది ఏప్రిల్ 30న ప్రారంభించారు.

**నాడు గాయ్ గాయ్ గత్తర గత్తర చేసిన రేవంత్ రెడ్డి.. నేడు పూటకో మార్పు చేస్తున్నాడు : హరీశ్ రావు**

సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న వాస్తు మార్పులపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. నాడు కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రీన్ టెక్నాలజీ, ఫైర్ సేఫ్టీ నార్మ్స్ తో దేశానికే తలమానికమైన కొత్త సెక్రటేరియట్ నిర్మిస్తే వాస్తు పిచ్చని నాడు రేవంత్ రెడ్డి గాయ్ గాయ్ గత్తర గత్తర చేసిండు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా సెక్రటేరియట్‌లో పూటకో మార్పు చేస్తున్నాడని ఎద్దేవా చేశాడు. వాస్తు దోషం ఉందని ఒక్క గేట్ మార్పు చేయటానికి రూ.4 కోట్లు ఖర్చు పెడుతున్నారు.. ఇది కదా అసలు సిసలైన కాంగ్రెస్ మార్కు మార్పు అని ఎక్స్ వేదికగా స్పందించారు. ఇకనైనా పాలనపై దృష్టి పెట్టి ప్రజలకు మేలు జరిగే పనులు చేపట్టాలని హితవు పలికారు.

## మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల తనిఖీల్లో ₹558 కోట్లు సీజ్!

**దిల్లీ:** మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు పలు రాజకీయ పార్టీలు చేసే ప్రయత్నాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఉప ఎన్నికలు జరగనున్న రెండు లోక్‌సభ సీట్లు, 48 అసెంబ్లీ స్థానాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపడుతోంది. ఇందులో భాగంగా నవంబర్ 6వరకు మొత్తంగా రూ.558.67 కోట్లు విలువైన నగదు, ఇతర తాయిలాలను సీజ్ చేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. సీజ్ చేసిన దాంట్లో రూ.92.47 కోట్లు నగదు కాగా.. రూ.52.76 కోట్ల విలువ చేసే మద్యం, రూ.68.22 కోట్ల విలువైన మాదకద్రవ్యాలు, రూ.104.18 కోట్ల విలువైన ఆభరణాలు, రూ.241.02 కోట్ల విలువైన ఉచితాలు, ఇతర వస్తువులు ఉన్నట్లు పేర్కొంది. మొత్తంగా రూ.558.67 కోట్లు సీజ్ చేయగా.. ఇందులో మహారాష్ట్రలో రూ.280 కోట్లు.. ఝార్ఖండ్‌లో రూ.158 కోట్లు ఉన్నట్లు ఈసీ తెలిపింది. 2019 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఈసారి సీజ్ చేసిన మొత్తం 3.5 రెట్లు అధికంగా ఉన్నట్లు పేర్కొంది. మహారాష్ట్రలో నవంబర్ 20న ఎన్నికలు జరగనుండగా.. ఝార్ఖండ్‌లో నవంబర్ 13న తొలి విడత, నవంబర్ 20న రెండో విడత పోలింగ్ జరగనుంది. అలాగే, కేరళలోని వయనాడ్, మహారాష్ట్రలోని నాందేడ్ లోక్‌సభ స్థానంతో పాటు వివిధ రాష్ట్రాల్లోని 48 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించి నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## బెంగళూరుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్..

### చెరువుల పునరుద్ధరణపై అధ్యయనం

**విశ్వంభర, హైదరాబాద్:** హైడ్రా కమిషనర్ రంగనాథ్ బెంగళూరు చేరుకున్నారు. నేటి నుంచి రెండు రోజుల పాటు ఆ నగరంలో చెరువుల పునరుద్ధరణపై అధ్యయనం చేయనున్నారు. హైడ్రా అధికారులు బుధవారమే బెంగళూరు వెళ్లగా.. రంగనాథ్ గురువారం అక్కడికి చేరుకున్నారు. చెరువుల పనరుద్ధరణతో పాటు విపత్తు నిర్వహణపై వారు అధ్యయనం చేయనున్నారు. హైడ్రా అధికారులు తమ పర్యటనలో యలహంకలోని కర్ణాటక స్టేట్ నేచురల్ డిజాస్టర్ మానిటరింగ్ సెంటర్‌ను సందర్శించనున్నారు. అక్కడి సీనియర్ శాస్త్రవేత్తలతో విపత్తు నిర్వహణపై సమావేశమవుతారు. అనంతరం అక్కడి నుంచి సెన్సార్స్ సహాయంతో పర్యవేక్షిస్తున్న మురుగునీటి వ్యవస్థను పరిశీలిస్తారు. బెంగళూరు కోర్ సిటీలో ఉన్న చెరువులను సందర్శిస్తారు. రెండో రోజు పర్యటనలో లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్‌తో రంగనాథ్ సమావేశం కానున్నారు. కర్ణాటక ట్యాంక్ కన్జర్వేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 2014పై చర్చించనున్నారు. ఆ తర్వాత ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని మార్గందోన్హళ్లీ చెరువు, ఇన్ఫోసిస్ సంస్థ అభివృద్ధి చేసిన చెరువులను సందర్శించి అక్కడ అమలు చేసిన ఉత్తమ విధానాలు, సాంకేతికతను తెలుసుకోనున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఐదు చెరువులను పునరుద్ధరించాలని ఇటీవల ఆదేశించిన నేపథ్యంలో హైడ్రా ఆ దిశగా చర్యలను వేగవంతం చేసింది.

## మార్చిలోగా యాదాద్రిలో బంగారు తాపడం పనులు

- దేశంలోనే మొట్టమొదటి ఎత్తైన స్వర్ణగోపురం ఇక్కడే కావడం గర్వకారణం
- శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాన్ని పరమపావన క్షేత్రంగా తీర్చిదిద్దుతాం
- సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట పర్యటన నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ



**విశ్వంభర, హైదరాబాద్:** దేశంలోనే మొట్టమొదటి ఎత్తైన స్వర్ణగోపురం యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామిదే కావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. తెలంగాణలోని దేవాలయాలను పరమ పావన క్షేత్రాలుగా, ప్రశాంత నిలయాలుగా తీర్చిదిద్దేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ అభివృద్ధి, యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ చేపట్టిన పనుల పై సమీక్ష చేపట్టనున్న నేపథ్యంలో సచివాలయంలోని దేవాదాయ మంత్రిత్వశాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలులో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశం లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్స్) కెఎస్ శ్రీనివాస రాజు, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత్ కొండిబా, వైటిడిఎ వైస్ ఛైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషన్ రావు, దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ లు కృష్ణవేణి, జ్యోతి, ఆర్జెసి రామకృష్ణారావు, యాదగిరి గుట్ట ఈవో భాస్కర్ రావు, వైటిడిఎ ఎస్టేట్ ఆఫీసర్ సంతోష్ తదితరులు ఈ పాల్గొన్నారు. యాదగిరి గుట్ట దేవాలయ సమగ్రాభివృద్ధికి యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ (వైటీడీఏ), దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల వివరాలను వైటీడీఏ వైస్ ఛైర్మన్ కిషన్ రావు, దేవాదాయ శాఖ ఈవో మంత్రి సురేఖకు కూలంకషంగా వివరించారు. వైటీడీఏ ఆధ్వర్యంలో దేవాలయం, పరిసర ప్రాంతాల అభివృద్ధికి మొత్తం 1241.36 ఎకరాల భూమి సేకరించినట్టుగా వైటిడిఎ వైస్ ఛైర్మన్ కిషన్ రావు మంత్రికి తెలిపారు. యాదగిరి గుట్ట దేవాలయ భవిష్యత్ అవసరాల నిమిత్తం సేకరించాలనుకున్న 101.10 ఎకరాల భూమికి సంబంధించిన ఫైలు ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనుమతుల నిమిత్తం వారి కార్యాలయంలో వున్న విషయాన్ని వైస్ ఛైర్మన్ తెలుపగా, మరోసారి సమీక్షించిన తర్వాత భూమిని సేకరించేది లేనిది తెలియజేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

విమాన గోపురం బంగారం తాపడం పనుల వివరాలను మంత్రి ఆరా తీయగా మొత్తం 10 వేల చదరపు అడుగుల బంగారం తాపడం సంబంధిత పనులకు గాను నేటి వరకు 1600 చదరపు అడుగుల పని పూర్తి చేసినట్లు ఈవో తెలిపారు. 15 నవంబర్, 2024 నుండి విమాన గోపురానికి బంగారు తాపడం అమర్చే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. బంగారు తాపడం నిమిత్తం 60 కిలోల బంగారం, గోల్డ్ ప్లేటింగ్ తయారీ, ఫిక్సింగ్ ఛార్జీలకు కలిపి మొత్తం రూ. 8 కోట్లను వెచ్చిస్తున్నట్లు వివరించారు. 2025 మార్చి 1 నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు ఉన్నందున ఈ లోపే పనులు పూర్తి చేయాలని మంత్రి ఈవోను ఆదేశించారు. పనులు పూర్తయిన తర్వాత విమాన గోపురానికి సీఎం రేవంత్ రెడ్డి మహా కుంభాభిషేకం జరిపిన తర్వాత బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. రేపు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో యాదగిరి గుట్ట దేవాలయాభివృద్ధి పై జరుగుతున్న సమీక్షా సమావేశంలో అన్ని వివరాలు సమర్పించాలని ఈవోను మంత్రి ఆదేశించారు.

## త్వరలో ఆటంబాంబు పేలబోతోంది

### మంత్రి పొంగులేటి



**విశ్వంభర, వరంగల్:** త్వరలో ఆటంబాంబు పేలుతుందంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో ఆయన మాట్లాడుతూ.. ‘‘తప్పు చేసిన వాళ్లకు నాటుబాంబు కాదు.. లక్ష్మీబాంబు కాదు.. ఆటమ్‌బాంబు పేలబోతోంది. జనం సొమ్మును అక్రమమార్గంలో విదేశాలకు పంపారు. ఎంత పెద్దవాళ్లకైనా చట్టం చుట్టం కాదు. రూ.55 కోట్లు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాయో తేలుస్తాం. తప్పు చేయనివాళ్లు ఉలిక్కిపడాల్సిన అవసరం లేదు’’ అని వ్యాఖ్యానించారు.

వరంగల్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్లకుపైగా అప్పులున్నా.. సంక్షేమ పథకాలను నిర్విరామంగా అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యానికి 11 నెలలు నిండాయని చెప్పారు.

## 11 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

- ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి
- సంస్థాగతంగా బీజేపీని బలోపేతం చేసుకోవాలి
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** సంస్థాగతంగా బీజేపీని బలోపేతం చేసుకోవాలని కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన గురువారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల ప్రక్రియపై కార్యశాల నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు, రిటర్నింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీకి సంస్థాగత ఎన్నికల వ్యవస్థ ఊపిరి అని చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. మహిళ, యువత, రైతుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు దివాలా తీశాయని చెప్పారు. 11 నెలల్లోనే ఈ ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని వివరించారు. కార్యశాలలో సునీల్ బన్సల్, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డీకే అరుణ, పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

## వ్యోమగాములందరూ ఆరోగ్యంతో ఉన్నారు

### సునీతా విలియమ్స్ ఆరోగ్యంపై స్పందించిన నాసా

**దిల్లీ:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ ఆరోగ్యం క్షీణిస్తోందని వచ్చిన వార్తలపై నాసా స్పందించింది. సునీతా విలియమ్స్ తో సహా వ్యోమగాములందరూ పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని తెలిపింది. వ్యోమగాములకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు జరుగుతాయని, ఫ్లైట్ సర్జన్లు పర్యవేక్షిస్తారని తెలిపింది.అంతరిక్షంలో ఉన్న వ్యోమగాములకు సంబంధించిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అందులో సునీతా విలియమ్స్ బరువు తగ్గినట్లుగా, నీరసంగా ఉన్నట్లుగా కనిపించడం ఆందోళనకు గురిచేసింది. ఆమె పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారని, అందువల్లే బలహీనంగా కనిపిస్తున్నారని అమెరికాకు చెందిన శ్వాసకోశ సంబంధిత వ్యాధుల నిపుణులు డాక్టర్ వినయ్ గుప్తా ఆందోళన వ్యక్తం చేయడం చర్చకు దారితీసింది. ఈ క్రమంలోనే నాసా స్పందించింది.

## ట్రంప్ కేబినెట్‌లో భారత సంతతి వ్యక్తులకు కీలక పదవులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలోనే ట్రంప్ 2.0 హయాంలో ఉండే తన కేబినెట్‌ను, కీలక పదవులను ఎవరికి ఇవ్వాలి అనేదానిపై ఇప్పటి నుంచే ట్రంప్.. ఒక క్లారిటీకి వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తన కేబినెట్‌లో ఉండే రిపబ్లికన్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను ఎంపిక చేసుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే అధికారం చేపట్టేందుకు తన టీమ్‌ను షార్ట్ లిస్ట్ చేసేందుకు ఒక స్పెషల్ టీమ్‌ను డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఇక ఆ టీమ్‌లో అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థి జేడీ వాన్స్.. ట్రంప్ కుమారులు ఎరిక్ ట్రంప్, డొనాల్డ్ జూనియర్ ట్రంప్‌లతోపాటు రాబర్ట్ ఎఫ్ కెనడీ జూనియర్, రిపబ్లికన్ పార్టీ నాయకురాలు తులసీ గబార్డ్, ట్రంప్ సన్నిహితంగా ఉండే బిజినెస్‌మెన్ హోవార్డ్ లుట్నిక్.. గతంలో ట్రంప్ హయాంలో పనిచేసిన లిండా మెక్‌మాహన్ ఉన్నారు. ఇక రిపబ్లికన్ పార్టీలోని కొందరు భారత సంతతి నేతల పేర్లు కూడా ట్రంప్ క్యాబినెట్ స్క్రీనింగ్ టీమ్ పరిశీలనలో ఉన్నాయి.

**వివేక్ రామస్వామి..**

ఈ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం డొనాల్డ్ ట్రంప్‌తో భారత సంతతి వ్యక్తి వివేక్ రామస్వామి పోటీపడ్డారు. అయితే ఈ పోటీలో వివేక్ రామస్వామి చివరిదాకా కొనసాగకుండా మధ్యలోనే తప్పుకున్నారు. తన మద్దతును ట్రంప్‌కు ప్రకటించి, అభ్యర్థిత్వ రేసు నుంచి వైదొలిగారు. ఇక వివేక్ రామస్వామికి అమెరికాలో బయోటెక్ కంపెనీలు ఉన్నాయి. వివేక్ రామస్వామికి.. అమెరికా హోం శాఖ (హోంల్యాండ్ సెక్యూరిటీ)ని ట్రంప్ కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది.

**నిక్కీ హేలీ..**

మాజీ సౌత్ కరోలినా గవర్నర్, భారత సంతతికి చెందిన రిపబ్లికన్ పార్టీ నాయకురాలు అయిన నిక్కీ హేలీ.. డొనాల్డ్ ట్రంప్‌కు సన్నిహితురాలు. గతంలో డొనాల్డ్ ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో నిక్కీ హేలీ ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారిగా వ్యవహరించారు. ఇక ఈసారి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం నిక్కీ హేలీ కూడా డొనాల్డ్ ట్రంప్‌తో పోటీ పడ్డారు. అయితే ఆమె కూడా వివేక్ రామస్వామి లాగానే.. పోటీ నుంచి మధ్యలోనే తప్పుకున్నారు.

**కశ్యప్ పటేల్..**

భారత సంతతికి చెందిన కశ్యప్ పటేల్ అమెరికాలో ఒక లాయర్. డొనాల్డ్ ట్రంప్‌కు వీర విధేయుడు అనే ట్యాగ్ కూడా కశ్యప్ పటేల్‌కు ఉంది. అందుకే ఈసారి సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ - సీఐఏ చీఫ్ పదవిని కశ్యప్ పటేల్‌కు ఇస్తారనే ప్రచారం ఇప్పుడు అమెరికాలో జోరుగా సాగుతోంది. డొనాల్డ్ ట్రంప్ హయాంలో 2019 ఫిబ్రవరిలో అమెరికా జాతీయ భద్రతా మండలిలోని ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్‌గా కశ్యప్ పటేల్ పనిచేశారు.

**తులసీ గబార్డ్..**

మరో భారత సంతతికి చెందిన నాయకురాలు అయిన తులసీ గబార్డ్.. గతంలో డెమొక్రటిక్ పార్టీలో ఉన్నారు. ఆ తర్వాత రిపబ్లికన్ పార్టీలోకి వచ్చిన తులసీ గబార్డ్.. డొనాల్డ్ ప్రస్తుతం ట్రంప్ టీమ్‌లో అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌కు ప్రచార వ్యూహాలను అందించిన స్పెషల్ టీమ్‌లో తులసీ గబార్డ్ కూడా సభ్యురాలు. ఇక తనకు విధేయంగా ఉన్న తులసీ గబార్డ్‌కు ఏదైనా బాధ్యతను ట్రంప్ అప్పగించే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

**బాబీ జిందాల్..**

భారత సంతతికి చెందిన నేత, లూసియానా రాష్ట్ర మాజీ గవర్నర్ బాబీ జిందాల్‌కు డొనాల్డ్ ట్రంప్ 2.0 కేబినెట్‌లో బెర్తు దక్కే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బాబీ జిందాల్‌కు ఆరోగ్య, మానవ సేవల శాఖను కేటాయిస్తారనే పేర్కొంటున్నారు. ప్రస్తుతం బాబీ జిందాల్.. డొనాల్డ్ ట్రంప్‌కు చెందిన అమెరికా ఫస్ట్ పాలసీ ఇన్‌స్టిట్యూట్‌లోని 'సెంటర్ ఫర్ ఎ హెల్తీ అమెరికా' విభాగానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## కురుమూర్తి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**విశ్వంభర, మహబూబ్ నగర్:** మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింత కుంట మండలం లోనీ కొండల్లో కొలువైన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు అంతా ముస్తాబ్ అవుతుంది. స్వామి వారి నగలు ఆత్మకూరు బ్యాంకు నుండి తరలించేందుకు ఎమ్మెల్యేలు జి మధుసూదన్ రెడ్డి, వాకిటి, శ్రీహరి అమ్మాపూర్, కొత్తపల్లి, దుప్పల్లి గ్రామాలలో ఊరేగింపుగా తీసుకొచ్చారు. అమ్మాపూర్ సంస్థానాధీశులు రాజా సోం భూపాల్ ప్రత్యేక పూజలు నిర్వహించి దేవస్థానానికి తరలించారు. ఈనెల 11న రాష్ట్ర ముఖ్యమంత్రి ఉత్సవాల్లో పాల్గొంటున్నారని వెల్లడించారు.

## బీసీ కులగణనను వ్యతిరేకించే పార్టీలు బీసీ ద్రోహులే

- జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో ప్రారంభమైన సమగ్ర కులగనన సర్వేలో అన్ని రాజకీయ పార్టీలు భాగస్వామ్యం కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాదులోని కాచిగూడలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారి తెలంగాణ రాష్ట్రంలో చారిత్రాత్మకంగా సమగ్ర కుల గణన జరుగుతున్న దృష్ట్యా, కాంగ్రెస్ పార్టీ వలె బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కూడా స్పష్టమైన వైఖరి ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. కులగణకు బేషరతుగా మద్దతు ప్రకటించి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి కులగణనలో ఆయా పార్టీల భాగ స్వామ్యం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కులగణన జీఓ విడుదలై సమగ్ర కులగలను సర్వే ప్రారంభమైనా కూడా నేటి వరకు బీజేపీ, బీ ఆర్ ఎస్ పార్టీల అధ్యక్షులు కేసీఆర్, కిషన్ రెడ్డిలు కులగణన పై మాట్లాడకుండా ఎన్ని రోజులు మౌనం వహిస్తారని, కులగననకు అనుకూలమా? వ్యతిరేకమా? ఏదో ఒకటి తమ విధాన నిర్ణయాన్ని ఆయా పార్టీలు ఎందుకు ప్రకటించడం లేదని ఆయన ప్రశ్నించారు. బీసీ కులగననకు వ్యతిరేకమైన పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటించి వారిని రాజకీయ సమాధి చేయడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటుపల్లి సురేష్ మురళి కృష్ణ , పండరినాథ్, సూర్యనారాయణ, జానయ్య మరియు పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సబితని కలిసిన గంగారం గ్రామస్తులు



**విశ్వంభర, మహేశ్వరం:** మహేశ్వరం మండలం గంగారం గ్రామంలో నీటి ప్రవాహం వెళ్లే దారిలో ఉన్న కల్వర్టు కొన్ని రోజుల క్రితం కూలిపోవడం జరిగింది. ఇప్పుడు ఉన్నంత అధికారులు చిన్న చిన్న పైపులతో వర్క్ మొదలుపెట్టారు భారీ వర్షాల వల్ల గ్రామంలో నీరు పోవడానికి ఇబ్బంది ఉంటుంది అని ఈ కల్వర్టు పెద్దగా వేయాలని మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి లెటర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగారం మాజీ సర్పంచ్ సాలి వీరనాయక్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మోనవాత్ రవీందర్ నాయక్, గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయికుంట కృష్ణ, శీను, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శం



**విశ్వంభర, ఎల్బీనగర్:** తెలంగాణలో జరుగు తున్న కులగనన దేశానికి ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజక వర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీ లో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేస్తున్న బీసీ కులగణన ఇంటింటి కుటుంబ సర్వేను సరూర్ నగర్ సర్కిల్ ఉప కమిషనర్ సుజాత ఆధ్వర్యంలో చేపట్టారు. వాసవి కాలనీలో కుటుంబ సమగ్ర వివరాలను సేకరించారు. అందులో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఇంటికి విచ్చేసి వివరాలను సేకరించారు. ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ బీసీల కుల గణన ఆర్థిక, అసమానతలు వివక్షను రూపు మాపడానికే, తెలంగాణ కులగణన భారత దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. కులగణన అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ఉపకరణంలా, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి, రాజకీయాల్లో ఎలా ముందుకు వెళ్ళాలో దిక్సూచి అవుతుంది, భవిష్యత్ ఎలా ముందుకెళ్లాలి, పరిపాలన ఎలా ఉండాలనేదానికి ఒక నమూనా లాగా ఈ సర్వే ఉపయోగ పడుతుందన్నారు.

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ జహంగీర్ కుమార్తె సానియా తొలి ప్రయత్నంలోనే నీట్ ఎంట్రన్స్ లో అర్హత సాధించి, గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు పొందారు. తను చదవడానికి ఆర్థిక స్తోమత లేదని తెలుసుకొని, తన వంతు సహాయంగా రిటైర్డ్ టీచర్, హంస ఫౌండేషన్ చైర్మన్, సంఘ సేవకురాలు చెరుకు లక్ష్మి, డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం హంస ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ చాంద్ ద్వారా అందజేశారు. అనంతరం సానియాను శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ, ఇష్టం తోటి చదివితే ఎంత కష్టమైనా అనుకున్నది సాధించవచ్చని సానియా నిరూపించిందని జిల్లా అధ్యక్షులు షేక్ చాంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కూనూరు శ్రీనివాస్ గౌడ్, ఎండి లతీఫ్, ఎండి ఎజాస్, బొడ్డుపల్లి రాజు, కందుల నరసింహ, ఎండి జానీ పాషా, మల్లం సైదులు గౌడ్, మాంద్ర రామచంద్రం, కూనూరు అంజన్ కుమార్, సర్ద కృష్ణ, నోముల శేఖర్ గౌడ్, ఎగే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నుండి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి

**విశ్వంభర, భూపాలపల్లి:** రైతుల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం మల్హర్ మండలం, కొండంపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సన్నరకం ధాన్యం క్రింద ఏ రకం ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశంపై రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దొడ్డు రకం, సన్న రకం తేడాను స్పష్టంగా తెలియజేసేలా కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో ఉన్న మిల్లుల నుంచి బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ అఫిడవిట్ తీసుకొని ధాన్యం కేటాయింపులు చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తాలు పేరుతో రైతులకు కోతలు పెట్టవద్దని పేర్కొన్నారు. సన్న రకం దాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ అర్హులైన ప్రతి రైతుకు అందాలని అన్నారు. జిల్లా సరిహద్దులో పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం మన జిల్లాకు రాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కొనుగోలు ప్రక్రియ సజావుగా, సక్రమంగా చేపట్టాలని, రైతుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. విక్రయాల్లో తీసుకోవాల్సిన నాణ్యత ప్రమాణాలపై రైతులకు వివరించాలని, రైతుల కోసమే మనం ఉన్నామనే విషయాన్ని మర్చిపోవద్దని అధికారులకు సూచించారు. రైతులు విక్రయాలకు వచ్చేటప్పుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాసు బుక్ జిరాక్స్ కాపీలను వెంట తెచ్చు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు. సమగ్ర కార్యచరణ అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గతంలో ఖమ్మం జిల్లాలో 236 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉంటే ప్రస్తుతం 323 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన వేయింగ్, తేమ పరిశీలించే పరికరాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. మన జిల్లా సరిహద్దులో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు అధికారులు 24 గంటలపాటు తనిఖీ చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వ్యవసాయ అధికారులు వారి పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నాణ్యత, దిగుబడి వివరాలను ధ్రువీకరణ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్లు, గన్ని సంచులు అందుబాటులో పెట్టామని అన్నారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం తరలించేలా అవసరమైన వాహనాలు సన్నద్ధం చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. అత్యవసర సమయాల్లో దాన్యం నిల్వ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిల్లర్లతో సమావేశం నిర్వహించి బియ్యం అప్పగించిన వెంటనే బ్యాంకు గ్యారంటీలు విడుదల చేస్తామని సమాచారం అందించామని, బ్యాంకు గ్యారంటీ ఇచ్చేందుకు జిల్లాలో



మిల్లర్లు అంగీకరించారని తెలిపారు. ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు ఇతర పనులకు వినియోగించకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ ఛైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎస్వో శ్రీనాథ్, డీఎం కనక శేఖర్, డీసీవో వాలియా నాయక్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**విశ్వంభర, భూపాలపల్లి:** రైతులకు కనీస మద్దతు ధర చెల్లించేందుకు సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం మల్హర్ మండలం మార్కెట్ యార్డు, కాటారం మండలం, కాటారం గ్రామంలో సీసీఐ ఆధ్వర్యంలో మీనాక్షి ఆగ్రో కాటన్ కాటన్ మిల్లును ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. మన దేశంలో చాలామంది రైతులు పత్తి పండిస్తున్నారని, తద్వారా పెద్ద ఎత్తున పత్తి సాగువుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇంపోర్ట్ చేయడం వల్ల ధర తగ్గి రైతులకు ఇబ్బంది జరిగే అవకాశం ఉన్నదని తెలిపారు. రైతులకు అన్యాయం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ఇంపోర్టును పూర్తిస్థాయిలో బంద్ చేయాలని ఆయన తెలిపారు. రైతులు మద్దతు ధర కల్పించాలని పెద్ద ఎత్తున దరఖాస్తులు ఇస్తున్నారని తెలిపారు. క్వింటాలకు 7,521 రూపాయలు తీసుకునే తరుణంలో ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, మార్కెటింగ్ అధికారి కనక శేకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంబీబీఎస్ ఫ్రీ సీట్స్ సాధించిన కాళేశ్వరం విద్యార్థిని



**విశ్వంభర, భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరానికి చెందిన లేతకారి తిరుపతి కుమార్తె లేతకారి మౌనిక ఎంబీబీఎస్ లో ఫ్రీ సీటు సాధించింది. మొదటి తరగతి నుండి ఇంటర్ వరకు ప్రభుత్వ కళాశాలలో చదువు కొని ఎంబీబీఎస్ ఫ్రీ సీటు సాధించిన లేతకారి మౌనిక కు అభినందనలు తెలియజేసి అండగా ఉంటామని ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. విద్యాపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని లేతకారి మౌనికకు ఆయన భరోసా కల్పించారు.

## భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా



**విశ్వంభర, భూపాలపల్లి:** భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులల్లో 15వ ఆర్థిక సంఘం నిధులు, టీయూఎఫ్ఐడీసీ నిధులతో ఫేజ్ – 5 కింద సుమారు రూ. 278 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. ముందుగా 22వ వార్డులో రూ.25 లక్షలతో పాత గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 1 వ వార్డులో రూ.30 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ. 80 లక్షలతో కాశింపల్లి బ్రిడ్జి వద్ద రిటర్నింగ్ వాల్, కల్వర్టు పనులకు, రూ.143 లక్షలతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. శంకుస్థాపనల అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కొరకు అనునిత్యం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీ తో పాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. సదరు గుత్తేదారు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట పలువురు అధికారులు, కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## ఐటీఐ కళాశాల నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన అధికారులు



**విశ్వంభర, భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో నిర్మించనున్న ఐటీఐ కళాశాల నిర్మాణ స్థలాన్ని గురువారం తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీజీ ఐఐసీ) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ విష్ణు వర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ ప్రణాళికలు, మౌలిక సదుపాయాల అమలు పద్ధతులు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసినట్లు తెలిపారు. కాలేజీ నిర్మాణం పటిష్టంగా, నాణ్యత ప్రమాణాలతో విద్యార్థులకు అత్యాధునిక సదుపాయాలు, శిక్షణా, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటాం : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**విశ్వంభర, ఎల్బీనగర్:** రెండు రోజుల క్రితం హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాల నందు గేటు మీద పడి అజయ్ అనే బాలుడు మృతి చెందిన విషయం తెలిసిందే. వారి కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం హయత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, బాధిత కుటుంబసభ్యులతో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని కలిశారు. వెంటనే సుధీర్ రెడ్డి ఏం.ఈ.ఓ., డి.ఈ.ఓ.కి ఫోన్లో మాట్లాడి సత్వరమే బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు మంజూరు చేయాలని కోరారు. అధికారులు మాట్లాడుతూ రెండు రోజుల్లో బాధితులకు చెక్కు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే బాధితులు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని సుధీర్ రెడ్డి ని కోరడం జరిగింది. వారు మాట్లాడుతూ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకొనివెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలుడి తల్లిదండ్రులు చందు, సరోజ, ముదిరాజ్ కాలనీ యువజన అధ్యక్షుడు మధు, యువజన నాయకులు లక్ష్మణ్, ఇంద్ర కరణ్ రెడ్డి, రాజు, గోపి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రైతును రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**విశంభర, వరంగల్:** హసన్ పర్తి మండల కేంద్రంలో పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల లోనే రైతులు వరి ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు. రైతును రాజును చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్నాలకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. ప్రతి దాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి ఎమ్మార్వో చల్లా ప్రసాద్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ ఛైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ప్యాక్స్ ఛైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, సీఈవో సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎంపీటీసీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఎంపీటీసీల సంఘము మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ లో మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా మంత్రి వెంకటరెడ్డి ని కలిసినట్లు తెలిపారు. ఈ భేటీలో గ్రామ అభివృద్ధి గురించి చర్చించినట్టు తెలియజేశారు. (విశ్వంభర, నార్కట్పల్లి)

## మానవుడు భక్తి భావం పెంపొందించుకోవాలి



**విశ్వంభర, కడ్తాల్:** గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 60 రోజుల పాటు నిత్య అన్న ప్రసాద (భిక్ష) కార్యక్రమాన్ని చంద్రమోహన్ నాయర్ గురుస్వామి, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం కడ్తాల్ మండల కేంద్రంలోని శివాలయ ఆవరణలో అయ్యప్ప మాల ధరించిన స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. ఆ ఆవరణ అంతా మాల ధారణ స్వాములతో అయ్యప్ప నామస్మరణతో మారుమోగుతుంది. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ ప్రతి మానవుడు పాప పనులకు దూరంగా ఉంటూ భక్తి భావం పెంపొందించుకోవాలని సూచించారు. గత 8 సంవత్సరాలుగా గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అయ్యప్ప మాలదరణ స్వాములే కాకుండా ఆంజనేయ ఇతర మాల ధరించిన స్వాములకు నిత్య అన్న ప్రసాద బిక్ష కార్యక్రమాన్ని గంప వెంకటేష్ శ్రీకారం చుట్టారన్నారు. నవంబర్ 7 నుంచి ప్రారంభమైన నిత్య అన్న ప్రసాద (భిక్ష) కార్యక్రమం 60 రోజులపాటు దిగ్విజయంగా కొనసాగించేందుకు గంప లక్ష్మయ్య, ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్ గుప్తా ముందుకు వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేసి ఆశీర్వదించాలన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ గురుస్వామి, ధనరాజ్ గురుస్వామి, గురు స్వాములు భీముడు, సైదులు, బిక్కు, రాజు, శ్రీశైలం, మల్లేష్, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి



**విశ్వంభర, షాద్‌నగర్:** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి భుజంగారెడ్డి అధ్యక్షతనతో ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో జరిగింది. ఈ సమావేశంలో ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్‌ను రూ. 10,000లకు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగుల పెన్షన్‌ను రూ. 6,000లకు పెంచుతామని హామీ ఇచ్చి, ఇంకా అమలు చేయకపోవడంపై విమర్శలు చేశారు. పెన్షన్ పెంపుతో పాటు ఇతర హామీల అమలుకు డిసెంబర్‌లో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలో 15 శాతం మంది వికలాంగులు ఉన్నారని, వారికి సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016, మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ 2017 వంటి చట్టాలు అమలులో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. 2015లో ప్రారంభించిన యాక్సెసబుల్ ఇండియా క్యాంపెయిన్ 2024 నాటికి పూర్తవ్వలేదని, ప్రభుత్వం చట్టపరంగా వికలాంగులకు రిజర్వేషన్ల అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమం కోసం వివిధ ప్రభుత్వ రంగాల్లోని ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, ప్రైవేట్ సంస్థల్లో 5 శాతం ఉద్యోగాలు వికలాంగులకు ఇవ్వాలని కోరారు. అదనంగా, వికలాంగుల క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేక పాలసీ ప్రకటించాలని, వికలాంగుల విద్యా అభివృద్ధికి ప్రత్యేక విద్యా విధానం ఏర్పాటు చేయాలని, 2016 ఆర్పీడీ చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. ఎన్పిఆర్డి జిల్లా కార్యదర్శి జెర్కొని రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎన్పీఆర్డీ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సోదరుడు కొండల్ రెడ్డికి ఆహ్వానం



**విశ్వంభర, ఆమనగల్లు:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆమనగల్లు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిబిరానికి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న శిబిరానికి చాలామంది కార్యకర్తలు హాజరవుతున్నారని మీరు తప్పకుండా రావాలని ఆహ్వానించారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు, పట్టణ అధ్యక్షుడు మానయ్య, యూత్ నాయకులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



**విశ్వంభర, భూపాలపల్లి:** గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. గ్రూప్ 3 పరీక్ష నిర్వహణపై గురువారం ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో కేంద్రాల ఏర్పాట్లు, సెక్యూరిటీ, పరీక్షా విధానం, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ నెల 17, 18 తేదీల్లో జరగనున్న పరీక్షకు 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా పేపర్లు భద్రపరచేందుకు స్ట్రాంగ్ రూము ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్ష నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పరీక్ష పర్యవేక్షణ కో ఆర్డినేటర్ వెంకన్న, అదనపు కో ఆర్డినేటర్ అనిల్ కుమార్, కలెక్టరేట్ ఏఓ ఖాజా మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ హౌస్‌కు స్థలాన్ని పరిశీలించిన ఎంపీడీఓ మాధురి



**విశ్వంభర, ఆమనగల్లు:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఆమనగల్లు ఎంపీడీఓ కుసుమ మాధురి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలోని స్థలాన్ని పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న ముళ్ళ చెట్లను, మొక్కలను జేసీబీ తో తొలగించారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న నివాస గృహాన్ని కూల్చివేసి, అక్కడ ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మించనున్నట్లు ఆమె తెలిపారు.

# పత్తి రైతుకు ధరాఘాతం

- నామమాత్రపు కొనుగోళ్లకే సీసీఐ పరిమితం
- ఇదే అదనుగా మిల్లుల యజమానుల దోపిడీ
- భారీగా నష్టపోతున్న పత్తి రైతులు

**విశ్వంభర, చింతపల్లి:** చింతపల్లి మండలంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తికి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు 7,521 చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించినా చింతపల్లి మండలంలో మాత్రం ఆ ధర మచ్చుకైనా కనిపించడం లేదు. తేమ శాతం తగినంత లేదని, నాణ్యత లోపించందని, రంగు మారిందని, గింజ పొడువు సరిగా లేదని రకరకాల కొర్రీలు పెడుతూ పత్తిని కొనేందుకు పత్తి మిల్లుల యజమానులు నిరాకరిస్తున్నారని చింతపల్లి మండల పరిధిలోని నాగార్జున సాగర్ హైదరాబాద్ హైవేపై సుమారు గంటపాటు పత్తి రైతులు భారీ ధర్నా నిర్వహించారు. యజమానుల దోపిడీ, సీసీఐ కేంద్రాల ప్రారంభం కేవలం పేపర్‌పైనే కనిపిస్తున్నది. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి పూర్తి భిన్నంగా ఉన్నది. సవాలక్ష కారణాలు చూపుతూ పత్తి కొనడం లేదు. మద్దతు ధరకు కొనాలని రైతులు కోరుతున్నా ఏ మాత్రం పట్టించుకోడం లేదు. దీంతో రైతులు సదరు పత్తిని ఇంట్లో పెట్టుకోలేక ధర వచ్చే వరకు నిల్వచేసుకునే సామర్థ్యం లేక తెగనమ్ముతున్నారు. ఇదే అదునుగా కొంత మంది జిన్నింగ్ మిల్లుల యజమానులు దోపిడీకి పాల్పడుతున్నారు. మద్దతు ధర క్వింటాల్‌కు 7,521 కాగా, మెజార్టీ చోట్ల కేవలం 6,200కే కొనుగోలు చేస్తున్నారు. కొన్ని చోట్ల అందులోనూ కోతలు పెడుతున్నారు. మరికొందరైతే 6,100 కూడా చెల్లించడానికి తిప్పలు పెడుతున్నారు. అంటే ఒక్కో క్వింటాల్‌పై ఎంతలా దోపిడీ చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. పత్తి విక్రయాల ఆరంభం నుంచి నేటి వరకు ఇదే దందా కొనసాగుతుంది. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో విక్రయిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిఘా అవసరం ఇప్పటికే అకాల వర్షాలు, అనుకూలించని వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఈ సారి పత్తి దిగుబడులు ఆశించినంతగా రావడం లేదని స్వయంగా వ్యవసాయ అధికారులే చెబుతున్నారు. ఓ దశలో పెట్టిన పెట్టుబడులు వచ్చినా చాలవని రైతులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీసీఐ కేంద్రాల ద్వారా మద్దతు ధరతో పత్తి కొనుగోళ్లు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా మంత్రులు, సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరమున్నది. కానీ, ఈ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. అధికారుల నిఘాలోపం కూడా జిన్నింగ్ మిల్లుల యజమానుల



దోపిడీకి కలిసి వస్తున్నది. అధికారుల ఉదాసీన వైఖరి, మిల్లుల యజమానుల మాయాజాలంతో రైతులు భారీగా నష్టపోతున్నారు. ఈ పరిస్థితుల్లో రైతులకు న్యాయం చేసేందుకు అధికార యంత్రాగం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రాలకు వస్తున్న పత్తి నిబంధనలకు అనుగుణంగా ఉన్నదా..? లేదా..? అన్నది సీసీఐ, అలాగే ప్రైవేట్ వ్యాపారులకు మాత్రమే వదిలి వేయకుండా ప్రత్యేకంగా కేంద్రాల వద్ద నియమించే యంత్రాంగం కూడా పరీక్షలు చేయాలనే వాదనలు వస్తున్నాయి. అంతేకాదు, ఒక్కో కేంద్రం వద్ద ఒక్కో అధికారిని నియమించి, రోజు వారీ క్రయ విక్రయాలపై ప్రతేక దృష్టిపెట్టాల్సిన అవసరమున్నది. నిబంధనలకు లోబడి ఉన్న రైతుకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా మద్దతు ధర వచ్చేలా చూస్తే కొంత మేరకైనా న్యాయం జరిగే అవకాశముంటుంది. ఇదే సమయంలో సీసీఐ కేంద్రాలు జిన్నింగ్ మిల్లుల వద్దే ఉన్నాయని, యజమానులు, సీసీఐ అధికారులు కుమ్మక్కు కాకుండా చూడాల్సిన బాధ్యతను సైతం కేంద్రం వద్ద నియమించే అధికారికే అప్పగిస్తే పత్తి రైతులకు న్యాయం జరుగుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## అసంపూర్తి రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని ధర్నా



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ రోడ్డులో కుమ్మరివాడ ఏడో వార్డుకు వెళ్లే ప్రధాన కూడలి వద్ద అసంపూర్తిగా ఉన్న రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయాలని రామన్నపేట సీపీఎం పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కందుల హనుమంతు, రామన్నపేట సీపీఎం పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ లు మాట్లాడుతూ రామన్నపేట పట్టణంలో ప్రధాన కూడలిగా ఉన్న కుమ్మరి వాడకు వెళ్లే రోడ్డు వద్ద విస్తరణ పనులు మధ్యలోనే అసంపూర్తిగా నిలిచిపోయాయని, కేవలం డస్ట్ ఎత్తుగా పోసి వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, కావున పాత చేపల మార్కెట్ వద్ద ఉన్న రోడ్డును ప్రధాన కూడలిగా విస్తరణ చేసి 7వ వార్డు కుమ్మరివాడకు వెళ్లే దారి వద్ద ఉన్న ఎత్తును తొలగించి, సమస్యను పరిష్కరించాలని సీపీఎం రామన్నపేట పట్టణ శాఖ తరపున డిమాండ్ చేశారు. అలాగే ఈ నెల 8న జరిగే సీపీఎం రామన్నపేట మండల మహాసభలను జయప్రధం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గాదే నరేందర్, బావుండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు, ఆముద ఆంజనేయులు, బావుండ్లపల్లి సత్యం, పల్లె సత్యం, కుందూరు వెంకటేశ్వర్లు, పాల్వంచ ప్రతాప్, రాసాల రమేష్, టి.వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభించిన పీఏసీఎస్ చైర్మన్



**విశ్వంభర, హసన్పర్తి:** హసన్పర్తి మండలంలోని ఎల్లాపూర్ లో హసన్పర్తి సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అసంపర్తి ప్యాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ప్రజా పాలనలో రైతులందరికీ మేలు జరగాలని రుణమాఫీ మాఫీ చేయడం జరిగింది. రైతు పండించిన సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూ బొనస్ ప్రకటించి ప్రజా ప్రభుత్వం పూర్తిగా రైతు సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలుపుటకు ఇది నిదర్శనమన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 65వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏరుకొండ శ్రీనివాస్ గౌడ్, సీఈవో సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎల్లాపూర్ గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు బొద్ది రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నేదునూరి సునీల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, భాష బోయిన కుమారస్వామి, ఎర్ర ప్రకాష్, గోలి వెంకట రంగారెడ్డి, నేదునూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల గుర్తింపు తర్వాతే సర్వే: కలెక్టర్ రాహుల్ శర్మ

**విశ్వంభర, భూపాలపల్లి:** సమగ్ర సర్వేలో ముందు ఇళ్ల గుర్తింపు తర్వాతే సర్వే ఉంటుందని, ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటింటికీ వెళ్లి వివరాల సేకరణ చేస్తారని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం మల్హర్ మండలం, కొయ్యూరులో కటకం శ్రీనివాస్ ఇంటిలో చేస్తున్న సేకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే జిల్లాలో బుధవారం ప్రారంభమైందని, ప్రతి ఇంటికి ఎన్యూమరేటర్లు వెళ్లి సమగ్ర సమాచారాన్ని సేకరిస్తారని ప్రజలు సహకరించాలని తెలిపారు. ఎన్యూమరేటర్లు ఇళ్ల గుర్తింపు ప్రక్రియ చేపట్టి సర్వే స్టిక్కరింగ్ చేస్తునట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లకు సర్వే చేయాల్సిన ఇళ్లను కేటాయించామని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఉదయం తరగతులు బోధించి మధ్యాహ్నం తర్వాత సర్వేలో పాల్గొననున్నారని అన్నారు. జిల్లాలోని 241 గ్రామ పంచాయతీలు, ఒక మున్సిపాలిటీల పరిధిలోని ఇండ్లను ఎన్యూమరేటర్లు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలో 150 ఎన్యూమరేషన్ బ్లాకులు ఉన్నాయని, బుధవారం వరకు 68 ఇండ్లు పూర్తి అయ్యాయని, మిగిలిన ఇండ్లు సర్వే నేటితో పూర్తి అవుతుందని తెలిపారు.



మండలంలోని 15 గ్రామ పంచాయతిల్లో గణన ప్రక్రియ ప్రారంభం అయినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ముందుగా కుటుంబాలు, గృహాల సంఖ్య వంటి వివరాల సేకరణకు జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణకు 933 ఎన్యూమరేషన్ బ్లాక్ (ఈబీ)లను గుర్తించామని తెలిపారు. సర్వే తదుపరి డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన కంప్యూటర్లు అందుబాటులో ఉంచుకోవడం తో పాటు డేటా ఎంట్రీ ఆపరేటర్లును సిద్ధం చేయాలని సూచించారు.

## కాటారంలో శ్రీపాద కాలనీ బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**విశ్వంభర, భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్, సీనియర్ శాసనసభ్యులు దివంగత శ్రీపాద రావు పేరిట ఏర్పాటుచేసిన శ్రీపాద కాలనీ నేమ్ బోర్డును గురువారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, డీసీసీ ప్రెసిడెంట్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభను గొప్పగా నిర్వహించడంలో శ్రీపాద రావు తనదైన పాత్ర పోషించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఆయన పేరిట కాలనీ ఏర్పాటు చేయడం శుభ పరిణామని అన్నారు. నిత్యం ప్రజల కోసమే ఆయన పరితపించేవారని, ఆయన చివరి శ్వాస వరకు కూడా ప్రజల్లోనే ఉన్నారని అన్నారు. ఆయన ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను పరిశీలించిన నేషనల్ లెవల్ మానిటరింగ్ టీం



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని కూరెళ్ల, రాఘవాపురం గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ పథకాల పనులను నేషనల్ లెవల్ మనిటరింగ్ టీం సభ్యులు అర్జున్ యస్, సుహాబ్ యస్. పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ, మహిళా సంఘము, పెన్షన్ల అమలును పరిశీలించండం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు నాయక్, ఇంచార్జి ఎంపీఓ ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి, ఏపీఓ రమేష్, ఈసీ శ్రీనివాస్, టీఏలు మల్లేష్ యాదిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, తాజామాజీ సర్పంచ్ లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధికారులు అంకితభావంతో పని చేయాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**విశ్వంభర, మహబూబాబాద్:** రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూర్ మండల కేంద్రం, మహబూబాబాద్ జిల్లాలో గురువారం విస్తృతంగా పర్యటించారు. దంతాలపల్లి మండలం కేంద్రంలోని సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం జనగామ, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు సంబంధిత అధికారులతో కలిసి తొర్రూరులోని మిషన్ భగీరథ అతిథి గృహంలో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, సన్న రకాలకు సర్టిఫై చేసి కొనుగోళ్లు చేయలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు త్వరగా మంజూరు



చేయాలని, పాలకుర్తి పరిధిలోని ఇరిగేషన్ రిజర్వాయర్లు, కెనాల్లు, ఏదైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయాలని కొత్త పనులకు అవసరం ఉన్న చోట ప్రతిపాదనలు పంపాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో వరంగల్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, పాలకుర్తి శాసన సభ్యురాలు హనుమండ్ల యశస్విని రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్, మహబూబాబాద్ జనగామ జిల్లా కలెక్టర్లు అద్వైత్ కుమార్ సింగ్, రిజ్వాన్ భాషా షేక్, తదితర సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన



**విశ్వంభర, తలకొండపల్లి:** తలకొండపల్లి మండల సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వై స్వప్న ఆమనగల్ ఏరియా జి పెంటయ్య హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు మధ్యాహ్న భోజనం ఏ బిల్లులు రాలేదని, ఐదు నెలల నుండి గుడ్ల కు రావలసిన బిల్లులు కూడా రాలేదని, ప్రభుత్వం గుడ్ల ధర ఐదు రూపాయలు కట్టిస్తుందని ప్రస్తుతం ఆరు నుండి ఏడు రూపాయలకు కొని తీసుకొచ్చి విద్యార్థులకు అందజేస్తున్నామని, ఎన్నికల ముందు 10,000 జీతం పెంచుతామని హామీలు ఇచ్చిన ఎవరూ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మా కార్మికులకు జీతాలు పెంచకపోతే పెద్ద ఎత్తున సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నాలు, పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. మండల ప్రధాన కార్యదర్శి రమాదేవి, మండల కోశాధికారి మంజుల, అంజమ్మ, నాగమణి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మా దుకాణ సముదాయాలు మాకు కావాలి

### ముగ్గురు ఆడపిల్లల ఆవేదన

**విశ్వంభర, ఎల్బీనగర్ :** తండ్రి ముగ్గురు కూతుర్లకు రాసిచ్చిన మూడు వ్యాపార సముదాయాలను కొట్టేయడానికి అన్న దమ్ములు కుట్రలు చేసి దాడికి పాల్పడడంతో పాటు



నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మా తండ్రిగారి ద్వారా సంక్రమించిన మా ఆస్తి మాకు కావాలంటూ ముగ్గురు ఆడపిల్లలు రాధిక, ధనలక్ష్మి, రాధ ఈ సందర్భంగా గురువారం స్థలం వద్ద రిజిస్ట్రేషన్ పేపర్లతో ఆందోళనకు దిగారు. నీరాటి రాజలింగంకు ఇద్దరు కొడుకులు, ముగ్గురు కూతుర్లు. చైతన్యపురి జాతీయ రహదారి పక్కన సర్వేనెంబర్ 96, 109,110,111లో ఇంటి నెంబరు 2-126లో 1174 గజాల స్థలంలో ఆడపిల్లలకు 72 గజాల స్థలంలో ఉన్న మూడు వ్యాపార సముదాయాలను 1995లో తండ్రి రాజలింగం గిఫ్ట్ డిడ్ చేశారు. అప్పటినుంచి ఆ మూడు వ్యాపార సముదాయాల ద్వారా వస్తున్న అద్దెలతో ఆడపిల్లలు జీవనం సాగిస్తున్నారు. కాగా ఇటీవల తప్పుడు పత్రాలు సృష్టించిన ఇద్దరు అన్నదమ్ములు నీరటీ రాజు, శ్రీనివాస్ 1174 స్థలం మొత్తంలో భావన నిర్మాణానికి అనుమతులు తీసుకున్నారు. మాకు తండ్రి ఇచ్చిన మూడు వ్యాపార సముదాయాలను కూల్చివేసి నిర్మాణాలు జరపడంలో భాగంగా మా మూడు వ్యాపార సముదాయాలను కూల్చివేశారు. ఈ విషయమై తాము అడ్డుకునే ప్రయత్నం చేస్తే మాపై దాడికి పాల్పడ్డారు. మూడు వ్యాపార సముదాయాలలో అద్దెకు ఉన్న వారిపై కూడా దాడి చేసి కులం పేరుతో దూషించడం జరిగింది. ఈ విషయమై తాము పోలీసులను ఆశ్రయించగా రాజు, శ్రీనివాసులపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు అయ్యాయి. అయినప్పటికీ వారు అధికారులను అడ్డుపెట్టుకొని తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. మాకు కేటాయించిన మూడు వ్యాపార సముదాయాల లో ఉన్న 76 గజాల స్థలాన్ని మాకు చెందే విధంగా పోలీసులు టౌన్ ప్లానింగ్ అధికారులు ఇతరులకు లిఖితపూర్వక ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. ఈ విషయమై మాకు న్యాయం చేయాలని బి. రాధిక, ధనలక్ష్మి, రాధలు వేడుకుంటున్నారు. ఆస్తి స్వాదీనం చేసుకున్న వారిపై పోలీసు కేసులు నమోదు చేశారు.

## యూఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మహాసభల కరపత్రాల విడుదల

**విశ్వంభర,** యూఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మహాసభల కరపత్రాలను యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ మొట్టమొదటి అఖిల భారత మహాసభలు 2024 డిసెంబర్ 14, 15 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని




అన్నారు. యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం 1984 సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీ పోరాటల గడ్డమీద ఏర్పడిందని, అధ్యయనం ఐక్యత పోరాటం అనే నినాదంతో ముందు సాగుతోందని, దేశంలో అందరికీ సమాన విద్య అవకాశాలు కల్పించాలని విద్యారంగా అభివృద్ధికై వాటి నుంచి నేటి వరకు కృషి చేస్తూ వస్తుందని అన్నారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ పోస్టులు భర్తీ చేయాలని, కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సంక్షేమ హాస్టల్లో కాస్మొటిక్ చార్జీలు పెంచామని చెప్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చూపించాలని వారు అన్నారు. దేశవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న మార్పులను చర్చించి భవిష్యత్తు ఉద్యమాలు రూపొందించుకోవడం ఈ మహాసభ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వేదిక కాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంధ్య, స్వప్న, ప్రియాంక, హాస్య, ఉమా, శ్రావణి, శీను, వెంకన్న, రవి కుమార్ అనిల్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేగు బంధాన్ని హత్య చేసిన కసాయి తండ్రి, సోదరుడు

**విశ్వంభర, మాడుగుల:** కొడుకుని తండ్రి హత్య చేసిన ఘటన మాడుగుల మండలంలో జరిగింది. సీఐ జగదీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం గుడిపల్లి తండాకు చెంద ఇద్దరు వ్యక్తులు రాత్లావత్ లక్ష్మణ్ (లచ్చు 56), రాత్లావత్ నరేష్ తండ్రి రాత్లావత్ లక్ష్మణ్( 29) పోలీస్ స్టేషన్ కు వచ్చి గుడి తండాగ్రామంలో గత నెల 13 రాత్రి తాము ఇద్దరం కలిసి తమ్ముడైన సురేష్ హత్య చేశామని లొంగిపోవడానికి



వచ్చారు. ఇద్దరు హైదరాబాదులో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. దసరా పండుగ కోసం సొంతూరు గుడి తండాకు వచ్చిన రాత్లావత్ సురేష్ ను ఆస్తి కోసం హత్య చేసి అనంతరం మృతదేహాన్ని ఆటోలో తీసుకుని వెళ్లి పొలంలోని గుంత తీసి పూడ్చినట్లు నిందితులు చెప్పినట్లు సీఐ తెలిపారు. తదనంతరం కేసు నమోదు చేసి గురువారం ఎమ్మార్వో సమక్షంలో శవాన్ని వెలికి తీసి శవపరీక్ష నిర్వహించి ఇద్దరు నేరస్తులని రిమాండ్ కు తరలించినట్లు సీఐ జగదీశ్వర్ తెలిపారు.

## అన్ని వర్గాలు, కులాల అభ్యున్నతికే ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత

**విశ్వంభర, వరంగల్:** భారతదేశం చరిత్రలో ఏ ప్రభుత్వం చేపట్టలేని నూతన విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిందని, ప్రజలందరు కులగణన సర్వే కు సహకరించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ న్యూ శాయంపేట, 62 వ డివిజన్ కాజిపేట చౌరస్తా లో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, గ్రేటర్



మున్సిపల్ కమీషనర్ అశ్విని తానాజీ వాకాడే లతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన సర్వే ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో మొత్తం సుమారు 72,500(2011 లెక్కల ప్రకారం) కుటుంబాలకు 527మంది సర్వే అధికారులను ఏర్పాటు చేశామని, 31మంది సూపర్వైజర్ లను నియమించామని ప్రజలందరు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మామిండ్ల రాజు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయ శ్రీ రాజాలి, మాజీ కార్పొరేటర్లు శివశంకర్, మోహన్ రావు, గుంటి కుమార్, సుంచు అశోక్, అధికార ప్రతినిధి ఎండీ అంకుస్, డివిజన్ అధ్యక్షులు షేక్ అసర్, సంతోష్, సీనియర్ నాయకులు సిరిల్ లారెన్స్, దొంగల కుమార్ పిండి రమేష్, భైరబోయిన రమేష్, బొందాలు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, అడిషనల్ కమిషనర్ జోన, ఎంఆర్ఓ భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వేలో జాగ్రత్తలు పాటించండి: ఏలే మహేష్

**విశ్వంభర,హైద్రాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాకంగా చేపడుతున్న కుల గణన సమగ్ర సర్వే ఎంతో అద్భుతమైన చారిత్రాత్మక నిర్ణయమని పద్మశాలి రాజ్యాధికార సమితి, గౌరవ అధ్యక్షుడు ఏలే మహేష్ అన్నారు. అయితే కుల గణన సర్వేకు సంబందించిన అధికారులు , వాలంటీర్లు ఇంటింటి కి వచ్చి మీ కుటుంబ సమాచార వివరాలు అడిగినప్పుడు మీ వద్ద ఉన్న విద్యార్హత



, ఆధార్ కార్డు లపై ఉన్న కులం , పేరు లను సరైన విధంగా నమోదు చేయించుకోగలరు. కులం , పేరు కు ముందు కానీ, తరవాత కానీ గౌరవ పదాలను కలుపుకుంటూ నమోదు చేయించుకున్నట్లయితే భవిష్యత్తులో ఇబ్బందులు వచ్చే పరిస్థితులు ఉంటాయి. సంక్షేమ పథకాల ఎంపికలో కానీ, ఉద్యోగ ఎంపికలో కానీ , బ్యాంకు ల ఖాతాల నిర్వహణలో కానీ నామిని గా ఉండి వారసత్వ హక్కుల ద్వారా వచ్చే ఆస్తుల విషయంలో కానీ పలు రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కావున ప్రజలందరూ సరైన పేరు ను, కులం పేరు ను నమోదు చేసుకోవాలని ప్రత్యేకంగా అవగాహన పెంచుటకు పద్మశాలి రాజ్యాధికార సమితి ప్రజా చైతన్యం కొరకు తెలియజేస్తున్నామని ఒక ప్రకటన లో తెలిపారు

# ఇష్టానుసారం పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు: చంద్రబాబు



**విశ్వంభర, అమరావతి:** ఆడబిడ్డలను కించపరిచేలా సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. దీనికోసం అవసరమైన చట్టాలు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాజధాని పరిధిలోని తాళ్లాయపాలెంలో గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్ (జీఐఎస్)ను ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడారు. పాత ప్రభుత్వం దుర్మార్గంతో విద్యుత్ ఛార్జీలు కొంతవరకు పెంచాల్సి వచ్చిందన్నారు. అది తాను తీసుకొచ్చింది కాదని చెప్పారు. ఛార్జీలు పెంచకుండా ఉండే బాధ్యత తనదని స్పష్టం చేశారు. చరిత్రలో గుర్తుండిపోయేలా అమరావతి ఉద్యమం చేశారని చంద్రబాబు కొనియాడారు. ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతి అభివృద్ధి చెందుతుందన్నారు.

అధికారం పోయాక వైసీపీ నేతలు అభివృద్ధికి ఆటంకం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని.. మానసికంగా దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తనతో పాటు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి అనిత, ఎమ్మెల్యేలపై అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. పవన్ కల్యాణ్ బిడ్డలపైనా ఇష్టారీతిన పోస్టులు పెట్టారని..అలాంటి వారిని వదిలిపెట్టాలా? అని ప్రశ్నించారు. బాంబులకు కూడా భయపడలేదని.. కానీ తన గురించి అసెంబ్లీలో దుర్మార్గంగా మాట్లాడినప్పుడు కన్నీళ్లు పెట్టుకున్నానని చెప్పారు. కొవ్వు ఎక్కువై నేరస్థులుగా తయారవుతున్నారని తీవ్ర స్వరంతో సీఎం వ్యాఖ్యానించారు. ఆ కొవ్వును కరిగిస్తామన్నారు.

### మీకూ, మృగాలకు తేడా ఏంటి?

"నేరస్థులు రాజకీయ ముసుగులో ఉన్నారు.. ఘోరాలు చేస్తున్నారు. ఆస్తులు కొట్టేస్తున్నారు. అదే సమయంలో ప్రశ్నిస్తే ప్రజాస్వామ్యం అంటున్నారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని సాక్షిలో ప్రసారం చేశారు. నేనూ నమ్మాను. ఆ తర్వాత అది భయంకరమైన హత్య అని తేలింది. కరుడుగట్టిన నేరస్థుడు ఎలాంటి పనులు చేస్తాడో గుర్తుపెట్టుకోవాలి. దేశం, ప్రపంచంలో ఉండే చట్టాలన్నీ అధ్యయనం చేస్తా. ఆడబిడ్డలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే ఖబడ్దార్. హద్దులు దాటితే ఉపేక్షించేది లేదు. చేతగానితనం అనుకోవద్దు. మీరు మనుషులేనా? మీకూ, మృగాలకు తేడా ఏంటి?భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ అంటే ఆడబిడ్డల వ్యక్తిత్వాన్ని హననం చేయడమా? అసభ్య, అశ్లీల పోస్టులు పెట్టడమా? ఏ చట్టం మీకు ఈ హక్కు ఇచ్చింది? దీనిపై సీరియస్‌గా ఆలోచిస్తున్నా. పకడ్బందీగా చట్టం తీసుకొస్తాం. నేరస్థుల కట్టడి చేసేందుకు పోలీసులను సమర్థంగా తీర్చిదిద్దుతాం" అని చంద్రబాబు అన్నారు.

### దుర్మార్గపు ఆలోచనలతో జగన్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేశారు..

అంతకుముందు విద్యుత్ అంశంపై సీఎం మాట్లాడారు. విద్యుత్ వినియోదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు."1998లో తొలితరం విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. 2004 నాటికి అన్ని సబ్‌స్టేషన్లు ఆధునీకరించాం. ట్రాన్స్‌మిషన్ నష్టాలు తగ్గించి తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. 2014లో నేను సీఎం అయ్యాక సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించాం. రాష్ట్రంలో సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాం. ఆధునిక సాంకేతికతతో గ్యాస్ ఆధారిత విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించుకోవడం గర్వకారణం. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా శంకుస్థాపన చేసిన 12 సబ్‌స్టేషన్‌లు, 10 ట్రాన్స్ మిషన్ లైన్ల పనులు ఏడాదిలోపు పూర్తవుతాయి. రూ.1.25లక్షల కోట్ల అప్పు విద్యుత్ రంగంలోనే ఉండటం ఆశ్చర్యం కలిగించింది. రాష్ట్రంలో 2019 తర్వాత విద్యుత్ విధ్వంసం జరిగింది. గత ప్రభుత్వం కేంద్రం నిధులు సహా డబ్బులన్నీ దారి మళ్లించేసింది. దుర్మార్గపు ఆలోచనలతో విద్యుత్ ఒప్పందాలను జగన్ రద్దు చేశారు. పీపీఏల రద్దుపై కోర్టులు మొట్టికాయలు వేసినా మారలేదు. వాడని విద్యుత్‌కు రూ.9వేల కోట్లు చెల్లించాల్సి వచ్చింది. 9 సార్లు ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32,166 కోట్ల భారం మోపారు" అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రాజధాని ప్రాంతంలో గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు



విశ్వంభర, అమరావతి: రాజధాని అమరావతిలో అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తు సరఫరా కోసం నిర్మించిన 400/220 కేవీ గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్ (జీఐఎస్)ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. తాళ్లాయపాలెంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన అనంతరం పరిసరాలను ఆయన పరిశీలించారు. మరోవైపు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ ప్రాజెక్టులకు సీఎం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.రాష్ట్రంలో తొలిసారిగా తాళ్లాయపాలెంలో జీఐఎస్ కేంద్రాన్ని ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ ఏర్పాటు చేసింది. రాజధాని ప్రాంతానికి ఇప్పటివరకు 220/132/33కేవీ తాడికొండ కేంద్రం నుంచి విద్యుత్తు సరఫరా అవుతోంది. అమరావతి నిర్మాణం జరుగుతున్నందున భవిష్యత్తులో డిమాండ్‌కు అనుగుణంగా విద్యు త్తు సరఫరాకు ఇప్పట్నుంచే ప్రణాళికాయుతంగా ముందుకెళుతున్నారు. ప్రస్తుతం తాళ్లాయపాలెం వద్ద నిర్మించిన 400/220కేవీ విద్యుత్తు కేంద్రం పక్కనే 220/33 కేవీ విద్యుత్తు కేంద్రాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఇక్కడి నుంచి నేలపాడులో నిర్మించే 220/33 కేవీ విద్యుత్తు కేంద్రానికి సరఫరా చేస్తారు. తాడేపల్లిలోని 132 కేవీ కేంద్రాన్ని 220కేవీగా అప్‌గ్రేడ్ చేసి తాళ్లాయపాలెం జీఐఎస్ నుంచి సరఫరా తీసుకుంటారు. వీటి ద్వారా రాజధానిలోని అన్ని ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా అవుతుంది. తాడికొండ విద్యుత్తు కేంద్రానికి ఇవి ప్రత్యామ్నాయం కానున్నాయి. అటు తాడికొండ, ఇటు తాళ్లాయపాలెం 220/33కేవీ విద్యుత్తు కేంద్రాల నుంచి రాజధాని ప్రాంతానికి విద్యుతు సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తారు. తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాలు, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలతోపాటు పరిశ్రమలకూ అంతరాయం లేని విద్యుత్తు సరఫరాకు తోడ్పడుతుంది. తాళ్లాయపాలెం జీఐఎస్ కేంద్రం నుంచి రాజధాని అమరావతిలో నిర్మించబోయే 220/33 కేవీ విద్యుత్తు ఉప కేంద్రాలకు సరఫరా చేస్తారు.

## న్యూజిలాండ్ ప్రధానితో తెదేపా ఎమ్మెల్యేల భేటీ



విల్లింగ్టన్: న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌తో పర్చూరు, బాపట్ల టీడీపీ ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, నరేంద్ర వర్మ భేటీ అయ్యారు. మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్, న్యూజిలాండ్ ఎన్నారై తెదేపా ఆహ్వానం మేరకు న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లిన ఎమ్మెల్యేలు ఆ దేశ ప్రధానిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధానితో మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఏపీ సీఎం చంద్రబాబు చేపట్టిన వివిధ కార్యక్రమాలను ప్రధానికి వివరించారు. చంద్రబాబు తనకు తెలుసని, మంచి విజనరీ నాయకుడని క్రిస్టోఫర్ కితాబిచ్చారు. చంద్రబాబు సారథ్యంలో నెలకొల్పిన కియా కార్లు ఆంధ్రప్రదేశ్ నుంచి న్యూజిలాండ్‌కు వస్తున్నాయని ఎమ్మెల్యేలు ఆయనకు చెప్పారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు రావాలని న్యూజిలాండ్ ప్రధానిని ఎమ్మెల్యేలు ఆహ్వానించారు. ఏపీలో భారీ పరిశ్రమలను నెలకొల్పాలని కోరారు. ఈ మేరకు మార్చిలో అమరావతి పర్యటనకు వస్తానని ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్ చెప్పారు. ఎమ్మెల్యేలతో పాటు న్యూజిలాండ్ నేషనల్ పార్టీ ప్రతినిధులు శివ కిలారి, బాల వేణుగోపాల్ వీరం, తెదేపా న్యూజిలాండ్ కో-ఆర్డినేటర్ జితేందర్ నిమ్మగడ్డ, మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ నేతలు మద్దుకూరి దిలీప్, అశోక్ గోరంట్ల, న్యూజిలాండ్ ఎన్నారై టీడీపీ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ, విధానాల రూపకల్పనపై చంద్రబాబు చర్చ



విశ్వంభర, అమరావతి (సచివాలయం): ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. మంత్రులు అనిత, డీబీవీ స్వామి, దళిత ఎమ్మెల్యేలు భేటీలో పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై పవన్, మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు చర్చిస్తున్నారు. వర్గీకరణకు సంబంధించి విధివిధానాల రూపకల్పన, అమలుపై కార్యచరణ చేసే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై సీఎం చర్చిస్తున్నారు.

## చంద్రబాబు కృషి వల్లే ఐటీ రంగంలో అద్భుత ఫలితాలు: మంత్రి లోకేశ్



**విశ్వంభర, అమరావతి:** ఉన్నత విద్య కోసం తాను కూడా విదేశాలకు వెళ్లి వచ్చానని మంత్రి లోకేశ్ తెలిపారు. మనకు, విదేశాల్లో ఉన్నత విద్యకు తేడాలు ఉన్నాయని చెప్పారు. అమరావతిలోని విట్ వర్సిటీలో అంతర్జాతీయ ఉన్నత విద్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి నారా లోకేశ్ హాజరై మాట్లాడారు. విదేశాల్లో పరీక్షల సమయంలో ఇన్విజిలేటర్లు ఉండరని చెప్పారు. అంతర్జాతీయ కంపెనీల్లో తెలుగువాళ్లు అగ్రస్థానంలో ఉన్నారని పేర్కొన్నారు."ఐటీ రంగం అభివృద్ధి కోసం చంద్రబాబు చేసిన కృషి వల్లే అద్భుత ఫలితాలు వచ్చాయి. దీంతో మన విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నారు. విదేశాల్లో ఇప్పుడు మన తెలుగువాళ్లు మంచి స్థానాల్లో ఉన్నారు. గెలవడం కోసం నిలబడాలన్న మాటను విద్యాంర్థులు గుర్తుపెట్టుకోవాలి. అంతర్జాతీయ పరిణామాల గురించి అవగాహనతో ఉండాలి. రాబోయే 25 ఏళ్లలో ఇండియా మరింత అభివృద్ధి చెందనుంది. వికసిత్ భారత్, వికసిత్ ఏపీ నినాదంతో ముందుకెళ్తున్నాం. ప్రపంచ ఆర్థికశక్తిగా భారత్ ఎదిగేందుకు అవకాశం ఉంది" అని లోకేశ్ తెలిపారు.

## టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యురాలిగా సుచిత్ర ఎల్ల ప్రమాణ స్వీకారం



**విశ్వంభర, తిరుమల:** టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యురాలిగా భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ ఎండీ సుచిత్ర ఎల్ల ప్రమాణ స్వీకారం చేశారు. రంగ నాయకుల మండపంలో ఆమెతో తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి ప్రమాణం చేయించారు. అనంతరం సుచిత్ర ఎల్లకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సుచిత్ర ఎల్ల భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్‌గా, ఎల్ల ఫౌండేషన్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. కరోనా సమయంలో భారత్ బయోటెక్ సంస్థ కొవిడ్ టీకా తయారు చేసి, ప్రపంచానికి అందించింది. గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలోనూ ఆమె తితిదే సభ్యురాలిగా పనిచేశారు.మరోవైపు ధర్మకర్తల మండలి సభ్యులుగా భాజపా నేత భాను ప్రకాష్ రెడ్డి, ముని కోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి వారితో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయకత్వంలో పంచాయతీల బలోపేతానికి కృషి: పవన్ కల్యాణ్



**విశ్వంభర, మంగళగిరి:** సర్పంచుల డిమాండ్లలో కీలకమైనవి గుర్తించి పూర్తి చేశామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కేరళ నుంచి ఐఏఎస్ అధికారి కృష్ణతేజను డిప్యుటేషన్‌పై తీసుకొచ్చామని.. ఆయన సహకారంతోనే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పవన్ చెప్పారు. ఈ మేరకు మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో సర్పంచుల సంఘాల ప్రతినిధులతో పవన్ సమావేశమయ్యారు."ప్రజలకు మేలు చేద్దామనే ఆలోచన ఉన్న అధికారులు నా పేషీలో ఉండటం నా అదృష్టం. ఎంపీ నిధుల ద్వారా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తాం. 2014-19 కాలానికి సంబంధించిన పనులకు గత ప్రభుత్వంనిధులు విడుదల చేయలేదు. పెండింగ్ నిధుల విడుదలకు కేబినెట్‌లో చర్చించి ఆమోదం తెలిపాం. సర్పంచులకు ప్రథమ పౌరుల స్థానం ఇవ్వాలి. పంచాయతీలకు నిధులు ఎక్కువ కావాలి. స్వయం పోషక పంచాయతీలుగా ఎదగాలి. 12,900 పంచాయతీల్లో నిధులను గత ప్రభుత్వం వాడుకుంది. ఇతర అవసరాలకు రూ.8,629 కోట్లు మళ్లించేశారు. ఈ అంశాలను సీఎం, ఆర్థిక శాఖ దృష్టికి తీసుకెళ్తా. మరో నెలలో రూ.750 కోట్లు పంచాయతీల ఖాతాలకే రాబోతున్నాయి. ప్రధాని మోదీ కూడా గ్రామీణాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. గత ప్రభుత్వం బాధ్యత లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించింది. సరిచేయడానికి చంద్రబాబు అనుభవం కీలకంగా మారింది. పంచాయతీలను బలోపేతం చేసేందుకు చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తున్నాం. గ్రామ వాలంటీర్లను జగన్ ప్రభుత్వం మోసం చేసి పెట్టుకుంది. ప్రభుత్వ రికార్డుల్లో ఎక్కడా గ్రామ వాలంటీర్ల అంశమే లేదు. అసలు ఉద్యోగాల్లోనే లేరంటే.. రద్దు అనే అంశం ఎక్కడుంది? జల్ జీవన్ మిషన్ ద్వారాప్రతిగ్రామానికితాగునీరుఅంది స్తాం. చెరువుల్లో పూడికలు తీసి, నీరు కలుషితం కాకుండా చూడాలి. పంచాయతీ రాజ్ వ్యవస్థలో అవినీతిని నిర్మూలించేలా చర్యలు తీసుకుంటాం" అని పవన్ వెల్లడించారు.

## తిరుమలలో డంపింగ్ యార్డును పరిశీలించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



**విశ్వంభర, తిరుమల :**తిరుమలలోని కాకులమాను దిబ్బ వద్ద ఉన్న డంపింగ్ యార్డును టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు గురువారం పరిశీలించారు.చెత్త సేకరణ, తడి చెత్త, పొడి చెత్త విభజన, వ్యర్థాల నిర్వహణవంటి అంశాలను సంబంధిత అధి కారు లను అడిగి తెలుసుకున్నారు. చైర్మన్ వెంట టీటీడీ వీజీవో సురేంద్ర పాల్గొన్నారు.

### ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురు ధర్మకర్తల మండలి సభ్యులు

టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులుగా గురువారం ముగ్గురు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో భాను ప్రకాష్ రెడ్డి, ముని కోటేశ్వరరావు, సుచిత్ర ఎల్లా ఉన్నారు. శ్రీవారి ఆలయంలోని స్వామివారి సన్నిధిలో టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అడిషనల్ ఈవో అందజేశారు.

## విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీకి భూమి పూజ చేసిన పీవీ సింధు



విశ్వంభర, వైజాగ్: శాఖలో బ్యాడ్మింటన్ అకాడమీకి స్టార్ ప్లేయర్ పీవీ సింధు భూమి పూజ చేశారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో అకాడమీ నిర్మాణానికి తన తల్లిదండ్రులతో కలిసి గురువారం ఉదయం భూమి పూజ చేశారు. పనులు త్వరగా చేపట్టి ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేయనున్నట్లు ఈ సందర్భంగా పీవీ సింధు తెలిపారు.ఈ భూమి విషయంలో ఎలాంటి వివాదం లేదని.. ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చినట్లు వివరించారు. ఈ అకాడమీ ద్వారా ఎంతో మంది క్రీడాకారులను తయారు చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అకాడమీకి సంబంధించిన అన్ని వివరాలూ త్వరలోనే వెల్లడిస్తామని ఈ సందర్భంగా పీవీ సింధు వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వం పీవీ సింధుకు విశాఖపట్నంలోని పెదగదిలి కూడలి సమీపంలో భూమి కేటాయించిన విషయం తెలిసిందే.

## ఏపీలో వైసీపీ కీలక నిర్ణయం.. ఎమ్మెల్సీ ఎన్నికల బైకాట్

విశ్వంభర, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తూ వైసీపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీలో గుంటూరు-కృష్ణా, ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మె ల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఈ సందర్భంగా వైసీపీ కూడా ఎన్నికలకు సన్నద్ధం అవుతుండగా సడెన్‌గా రెండు జిల్లాల్లో ఎన్నికలను బైకాట్ చేస్తున్నట్లు వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి పేర్నినాని ప్రకటించడం సంచలనంగా మారింది. రాష్ట్రంలో శాంతియుత వాతావరణం లేదని, తమ నేతలను,కార్యకర్తలను అక్రమ కేసులతో వేధిస్తున్న పరిస్థితుల్లో బైకాట్ నిర్ణయం తీసుకున్నామని పేర్నినాని గురువారం తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఏపీలో అప్రజాస్వామిక పాలన కొనసాగుతుందని, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వాపోవడం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో అత్యంత దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటుందని ఆరోపించారు. అప్రజాస్వామికంగా పోలీసులను అడ్డంగా పెట్టి వైసీపీ రాజకీయ నాయకులపై వేధింపులకు పాల్పడుతున్న దృష్ట్యా వైసీపీ ఎమ్మెల్సీ పోటీ నుంచి దూరంగా ఉంటున్నట్లు తెలిపారు.

## ముంబయి నటి కేసు.. విచారణ వాయిదా

**విశ్వంభర, అమరావతి:** ముంబయి నటి కేసులో ఐపీఎస్ అధికారుల ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ముందస్తు బెయిల్ కోరుతూ ఐపీఎస్ అధికారులు కాంతిరాణా టాటా, విశాల్ గున్ని, ఏసీపీ హనుమంతరావు, సీఐ సత్యనారాయణ, న్యాయవాది ఇంకొల్లు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇదే కేసులో సినీనటి ఇంప్లీడ్ అయ్యారు. వాదనలు విన్న న్యాయస్థానం.. తదుపరి విచారణను నవంబర్ 26కు వాయిదా వేసింది. అప్పటివరకు గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## ఆలయంలో చోరీ.. రూ.78 లక్షల విలువైన బంగారు గొలుసులు దొంగిలించిన వ్యక్తి

అహ్మదాబాద్: పురాతన ఆలయంలో చోరీ జరిగింది. అమ్మవారికి చెందిన రూ.78 లక్షల విలువైన బంగారు నగలను ఒక వ్యక్తి దొంగిలించాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి నిందితుడ్ని అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని పంచమహల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 28న పావగఢ్ కొండలపై ఉన్న పురాతన మహాకాళి దేవి ఆలయంలో చోరీ జరిగింది. ఆలయం గర్భగుడిలోకి ప్రవేశించిన దొంగ రూ. 78 లక్షల విలువైన ఆరు బంగారు హారాలు, బంగారు పూతపూసిన రెండు వస్తువులు అపహరించాడు.కాగా, ఆలయ సిబ్బంది నుంచి ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఈ చోరీపై స్పందించారు. గుడితో పాటు పరిసర ప్రాంతాల్లోని 150కుపైగా సీసీటీవీల ఫుటేజ్‌ను పరిశీలించారు. దొంగతనం ముందు రోజు ఒక వ్యక్తి బైక్‌పై అనుమానాస్పదంగా ఆలయం వద్ద సంచరించడాన్ని గమనించారు. సూరత్‌కు చెందిన విదుర్‌భాయ్ వాసవగా గుర్తించారు. అక్కడికి వెళ్లిన పోలీసులు ఇంటి నుంచి నిందితుడ్ని అరెస్ట్ చేశారు. చోరీ చేసిన ఆలయ ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఆలయం హాల్‌లోని వెంటిలేటర్ నుంచి గర్భగుడిలోకి ప్రవేశించి ఈ చోరీకి పాల్పడినట్లు పోలీస్ అధికారి తెలిపారు.

# ఉద్యోగ నియామకాల వేళ మధ్యలో రూల్స్ మారుస్తామంటే కుదరదు: సుప్రీంకోర్టు



**ఢిల్లీ:** ప్రభుత్వ ఉద్యోగుల నియామకాల ప్రక్రియ మొదలైన తర్వాత.. ముందస్తుగా చెప్పకుండా నిబంధనలు మార్చడానికి వీల్లేదని సుప్రీంకోర్టు బెంచ్ తేల్చి చెప్పింది. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం దీనిపై విచారణ జరిపింది. నియామక ప్రక్రియ మొదలుకావడానికి ముందే ఒకసారి నియమ నిబంధనలు ఏర్పాటుచేసుకొంటే..ఆతర్వాత వాటిని మార్చడానికి వీల్లేదని పేర్కొంది. నియామక ప్రక్రియ నిబంధనలు ఎవరికి నచ్చినట్లు వారు మార్చడానికి వీల్లేదని న్యాయస్థానం పేర్కొంది. ఇవి కచ్చితంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు అనుగుణంగా ఉండాలని పేర్కొంది. ఈ బెంచ్‌లో జస్టిస్ హ్రిషికేశ్ రాయ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ పంకజ్‌మిత్తల్, జస్టిస్ మనోజ్ మిశ్రా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు కచ్చితంగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగాఉండాలని బెంచ్ పేర్కొంది. మధ్యలో నిబంధనలు మార్చి అభ్యర్థులను ఇబ్బందిపెట్టకూడదని వెల్లడించింది. దీంతో 2008లో కె.మంజుశ్రీ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బెంచి సమర్థించినట్లైంది. ఆ కేసు తీర్పు సరైనదని.. దానిని తప్పు అని చెప్పడానికి అవకాశం లేదని పేర్కొంది. ప్రభుత్వాలు నియామక ప్రక్రియకు ముందే నిబంధనలు సిద్ధం చేసి ఆ తర్వాతే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించాలని పేర్కొంది. చివరికి ఖాళీలను పూరించిన తర్వాత ఆ ప్రక్రియ ముగుస్తుందని తెలిపింది. ముందస్తుగానే మధ్యలో నిబంధనలు మారొచ్చని చెబితేనే.. దానికి అనుగుణంగా చేయవచ్చని వెల్లడించింది. అలాకానిపక్షంలో రూల్స్ మార్చే అవకాశమే లేదని తేల్చిచెప్పింది.

## లైంగిక వేధింపుల కేసు.. రాజీ పడ్డారని రద్దు చేయడమేంటి?: సుప్రీంకోర్టు

ఢిల్లీ: లైంగిక వేధింపుల కేసు విషయంలో గురువారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఫిర్యాదుదారుడు, నిందితుడికి మధ్య రాజీ కుదిరిందని కేసు కొట్టేయడమేంటని ప్రశ్నించింది. ఈమేరకు రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. అంతేగాకుండా దిగువ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును కొట్టివేసింది.రాజస్థాన్ లోని గంగాపుర్ ప్రాంతంలో 2022లో ఈ లైంగిక వేధింపుల కేసు నమోదైంది. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఓ బాలిక ఫిర్యాదు చేసింది. దాంతో పోక్సో చట్టం కింద నిందితుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ మైనర్ బాలిక వాంగ్మూలాన్ని రికార్డుచేశారు. తర్వాత బాలిక కుటుంబం నుంచి భిన్నమైన వాంగ్మూలం వచ్చింది. అపార్థంతోనే పోలీసులకు ఫిర్యాదు చేశామని, ఆ ఉపాధ్యాయుడిపై ఎలాంటి చర్యలు వద్దని తెలిపింది. దీనికి అనుగుణంగా దిగువ న్యాయస్థానంలో పోలీసులు నివేదిక సమర్పించారు. అయితే దానిని కోర్టు తిరస్కరించడంతో.. నిందితుడు హైకోర్టుకు వెళ్లాడు. బాధిత కుటుంబం వాంగ్మూలాన్ని అంగీకరించిన హైకోర్టు.. ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చింది. అయితే ఈ తీర్పును సామాజిక కార్యకర్త ఒకరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. ఈ కేసు పూర్వాపరాలు గమనించిన అత్యున్నత న్యాయస్థానం.. హైకోర్టు తీర్పును రద్దు చేసింది. అలాగే ఈ కేసును తిరిగి విచారించాలని ఆదేశించింది.

# కేంద్రం కీలక నిర్ణయం.. పంట వ్యర్థాలు తగలబెట్టే రైతులకు రెట్టింపు జరిమానా



**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ తీవ్రమవుతోంది. గత కొన్ని రోజులుగా ఢిల్లీ – ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి నాణ్యత చాలా పేలవమైన స్థాయిలో నమోదవుతోంది. ఏక్యూఐ లెవల్స్ రాజధాని ప్రాంతంలో 400కుపైనే నమోదవుతోంది. పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో రైతులు తమ పంట వ్యర్థాలను తగలబెడుతుండటంతో రాజధాని ప్రాంతంలో ఈ పరిస్థితి తలెత్తుతోంది.కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పంట వ్యర్థాలను దహనం చేసే రైతులకు రెట్టింపు జరిమానా విధించేలా నిబంధనలను సవరించింది. రూ.30 వేల వరకూ జరిమానాను పెంచింది. ఈ నిబంధనలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపింది. కేంద్ర నిబంధనల ప్రకారం.. రెండు ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు రూ.5 వేల జరిమానా విధించనున్నారు. రెండు నుంచి ఐదు ఎకరాల మధ్య ఉన్న వారికి రూ.10 వేలు, ఐదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు రూ.30 వేలు జరిమానా విధించనున్నారు.కాగా, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 9 గంటలకు ఢిల్లీలో గాలి నాణ్యత 367గా నమోదైంది. ఆనంద్ విహార్, జహంగీర్‌పురి, అశోక్ విహార్, బావన, ముండ్కల్, రోహిని, సోనియా విహార్, వివేక్ విహార్, వాజీపూర్.. ఈ తొమ్మిది ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్రమైన కేటగిరీలో ఉందని కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. మరో వైపు కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యయునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది.

# ఎమ్మెల్యేల బాహాబాహీ.. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో యుద్ధ వాతావరణం



**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్ అసెంబ్లీ లో ఆర్టికల్ 370 పునరుద్ధరణపై నేడు ఎమ్మెల్యేలు పరస్పరం దాడులు చేసుకొన్నారు. నేడు కార్యక్రమాలు మొదలుకాగానే.. ఇంజినీర్ రషీద్ సోదరుడు, ఎమ్మెల్యే ఖుర్షీద్ అహ్మద్ షేక్ ఆర్టికల్ 370 పునరుద్ధరించాలనే బ్యానర్‌ను ప్రదర్శించగా, దీనిపై ప్రతిపక్ష బీజేపీ నేత సునీల్ శర్మ అభ్యంతరం తెలిపారు. దీంతో తీవ్ర గందరగోళం మొదలైంది. ఎమ్మెల్యేలు ఒకరిపై మరొకరు దూసుకుపోయి పిడిగుద్దులతో దాడులు చేసుకొన్నారు. దీంతో రంగంలోకి దిగిన అసెంబ్లీ మార్షల్స్ దాడులకు దిగిన ఎమ్మెల్యేలను విడదీశారు. కొందరు భాజపా ఎమ్మెల్యేలను బయటకు పంపారు. ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే ఖుర్షీద్‌కు అనుకూలంగా స్పీకర్ పక్షపాత వైఖరిని అవలంభిస్తున్నారని ఆరోపించారు. స్పీకర్ సభను కొద్ది సేపు వాయిదా వేశారు.

## ఆర్టికల్ 370 పునరుద్ధరించాలని తీర్మానం..

2019లో కేంద్రం తొలగించిన ఆర్టికల్ 370, 32ఎ ను పునరుద్ధరించాలని కోరుతూ పీడీపీ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. ప్రత్యేక రాష్ట్ర హోదాను కూడా ఇవ్వాలని కోరింది. బుధవారం కూడా జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని పునరుద్ధరించాలంటూ శాసనసభ తీర్మానం చేసింది. దీనిని కూడా బీజేపీ సభ్యులు వ్యతిరేకిస్తూ తీర్మానం కాపీలను చింపేశారు. ఈ ఘటనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర రైనా స్పందిస్తూ నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు జాతి వ్యతిరేక శక్తులకు ఆశ్రయం ఇస్తున్నాయని ఆరోపించారు. 'కాంగ్రెస్ పాక్‌తో చేయి కలిపింది.. ఉగ్రవాదులతో చేయి కలిపింది' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# సీఐఏ చీఫ్‌గా ఇండియన్‌కు ఛాన్స్.. కశ్యప్ పటేల్‌కు అవకాశం



**న్యూయార్క్:** సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ చీఫ్‌గా కశ్యప్ పటేల్‌కు అవకాశం దక్కనున్నది. అమెరికా కొత్త అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. భారతీయ సంతతికి వ్యక్తికి ఆ కీలక పదవిని అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ట్రంప్ కోసం ఏపని అయినా చేసేందుకు కశ్యప్ సిద్ధంగా ఉన్నారు. అయితే కశ్యప్ పటేల్‌కు గుజరాతీ మూలాలు ఉన్నాయి. ఈస్ట్ ఆఫ్రికాలో ఆయన పేరెంట్స్ పెరిగారు. 1970 దశకంలో ఆయన తండ్రి ఉగాండా నుంచి వలస వచ్చారు.1980లో న్యూయార్క్ గార్డెన్ సిటీలో ఆయన జన్మించారు. హిందువుగా ఆయన పెరిగారు. వర్ణ వివక్షకు వ్యతిరేకంగా ఆయన పోరాడారు. రిచ్‌మండ్ యూనివర్సిటీలో ఆయన గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. న్యూయార్క్‌లో లా డిగ్రీ చదివారు. యూకేలోని యూనివర్సిటీ కాలేజీ లండన్ ఫాకల్టీ ఆఫ్ లాస్ నుంచి ఇంటర్నేషనల్ లా సర్టిఫికేట్ పొందారు. రక్షణశాఖ మాజీ కార్యదర్శి క్రిస్టోఫర్ మిల్లర్ వద్ద పనిచేశారు. నేషనల్ సెక్యూర్టీ కౌన్సిల్‌లో కౌంటర్ టెర్రరిజం సీనియర్ డైరెక్టర్‌గా చేశారు.గతంలో డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ సమయంలో.. ఐసిస్, ఆల్‌ఖయిదా కీలక నేతల హత్యలకు మిషన్ నడిపించారు. హౌజ్ కమిటీకి చెందిన ఇంటెలిజెన్స్‌కు నేషనల్ సెక్యూర్టీ అడ్వైజర్‌గా చేశారు. 2016 ఎన్నికల్లో రష్యా ప్రమేయంపై విచారణాధికారిగా చేశారు. లాయర్‌గా అనేక కేసుల్ని వాదించారు. హత్యలు, నార్కో ట్రాఫికింగ్, ఆర్థిక నేరాల గురించి ఫెడరల్ కోర్టుల్లో వాదించారు.2019లో ట్రంప్ టీంలో కశ్యప్ పటేల్ చేరినట్లు ఓ రిపోర్టు ద్వారా తేలింది. గత పాలన సమయంలో సీఏఐ డిప్యూటీ డైరెక్టర్‌గా కశ్యప్ పటేల్‌ను నియమించాలని ట్రంప్ ప్లాన్ వేసినట్లు తెలిసింది.

# ట్రంప్ విజయం.. అమెరికా ఇక తప్పులు సరిదిద్దుకోవచ్చు: ఇరాన్ కీలక వ్యాఖ్యలు



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోట్రంప్ గెలవడంపై ఇరాన్ కీలక వ్యాఖ్యలు చేసింది. మునుపటి తప్పులను సమీక్షించుకునేందుకు అమెరికాకు ఇదో అవకాశంగా పేర్కొంది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘాయి పేర్కొన్నారు. గతంలో అమెరికా ప్రభుత్వ విధానాలతో తమకు చాలా చేదు అనుభవాలు ఉన్నాయని ఎస్మాయిల్ వెల్లడించారు. ఈ సందర్భంగా మునుపటి తప్పుడు విధానాలను సమీక్షించడానికి ఇది మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు. అమెరికాలో అధ్యక్ష ఎన్నికల ఫలితాలకు ముందు ఆ ఎన్నికలు అసంబద్ధమైనవిగా ఇరాన్ పేర్కొంది. 'అమెరికా అధ్యక్ష ఎన్నికలతో మాకు ప్రత్యేకంగా ఒరిగేదేమీ ఉండదు. అధ్యక్షులు మారినంత మాత్రానవిధానాలు పెద్దగా మారవు. మేం ఇప్పటికే ముందస్తు ఏర్పాట్లు చేసుకున్నాం' అని అధ్యక్షుడు పెజెష్కియాన్ అధికార ప్రతినిధి ఫతేమే మొహజెరానీ వ్యాఖ్యానించారు. ఇదిలాఉండగా.. ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించడంతో ఇరాన్ కరెన్సీ విలువ భారీగా క్షీణించింది.

# కొడుకుతో కలిసి.. తల్లి, సోదరిని హత్య చేసిన వ్యక్తి

**భువనేశ్వర్:** ఆస్తి కోసం ఒక వ్యక్తి దారుణానికి పాల్పడ్డాడు. కొడుకుతో కలిసి వృద్ధురాలైన తల్లి, సోదరిని హత్య చేశాడు. అగ్నిప్రమాదంలో వారు చనిపోయినట్లు నమ్మించేందుకు ప్రయత్నించాడు. అయితే పోలీసులదర్యాప్తులో అసలు విషయం తెలియడంతో నిందితులు అరెస్ట్ అయ్యారు. ఒడిశాలోని సంబల్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 5న రాత్రి వేళ హటాపాడా ప్రాంతంలోని బిల్డింగ్ మొదటి అంతస్తులో మంటలు, పొగలు రావడాన్ని స్థానికులు గమనించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. అక్కడ నివసిస్తున్న 90 ఏళ్ల స్నేహలత దీక్షిత్, ఆమె కుమార్తె అయిన 62 ఏళ్ల సాయిరేంద్రి దీక్షిత్ కాలిన మృతదేహాలను గుర్తించారు. అసహజ మరణంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కాగా, ఆస్తి తగాదాల నేపథ్యంలో పక్కా ప్లాన్‌తో ఇద్దరు మహిళల హత్య జరిగినట్లు పోలీసులు తెలుసుకున్నారు. స్నేహలత దీక్షిత్ కుమారుడు జగన్నాథ్ తన కుమారుడు సంకేత్‌తో కలిసి తల్లి, సోదరి గొంతునొక్కి హత్య చేశారని పోలీస్ అధికారి తెలిపారు. ఆ తర్వాతవారి మృతదేహాలకు నిప్పుపెట్టి అగ్ని ప్రమాదంలో చనిపోయినట్లుగా నమ్మించేందుకు ప్రయత్నించారని చెప్పారు. స్నేహలత చిన్న కూతురు ఇంద్రాణి ఫిర్యాదు ఆధారంగా హతురాలి కొడుకు, మనవడ్ని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

# దౌత్యంలో ట్రంప్ స్టైల్ భారత్‌కు వర్కౌట్ అవుతుంది: మాజీ దౌత్యవేత్త అక్బరుద్దీన్



**ఢిల్లీ:** అమెరికా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ దౌత్యరీతి భారత్‌కు అనుకూలిస్తుంది మాజీ దౌత్యవేత్త, ఐరాసలో భారత మాజీ ప్రతినిధి సయ్యద్ అక్బరుద్దీన్ పేర్కొన్నారు. ఆయన ఓ ఆంగ్ల మీడియా ఛానెల్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు. "మోదీని తాను ఎంత అభిమానిస్తున్నానో చెప్పేందుకు ట్రంప్ ఎప్పుడూ తటపటాయించరు. తన మిత్రుడిగా, ఓ బలమైన నేతగా భావిస్తారు. ఇది ట్రంప్ వాడే వ్యక్తిగత దౌత్యం అయితే మాత్రం భారత్‌కు ప్రయోజనకరంగా ఉంటుంది. అమెరికాలో వచ్చే మార్పులకు అనుగుణంగా ముందుకు వెళ్లిన చరిత్ర గత 20 ఏళ్లలో భారత దౌత్యవేత్తలకు ఉంది. అమెరికా అధ్యక్ష పదవి ఎవరు చేపట్టినా (ట్రంప్ లేదా కమల) భారత్‌కు ఇబ్బంది లేదు. కానీ, కొన్ని అంశాల్లో మాత్రం బైడెన్ కార్యవర్గం కంటే ట్రంప్ ప్రభుత్వమే భారత్‌కు ప్రయోజనకరంగా ఉంటుంది. అమెరికా ప్రపంచ శక్తి.. అది అన్ని దేశాలతో సంబంధాలు నెరుపుతుంది. ఈ నేపథ్యంలో దాని నిర్ణయాల ప్రభావం కూడా ప్రపంచ వ్యాప్తంగా ఉండొచ్చు. టారిఫ్‌లు, వ్యాపార విధనాలు వారు మార్చుకొంటే అది కేవలం భారత్ కోసం చేసేది కాదు. ఆ నిర్ణయాల ప్రభావం మనపై ఉంటుంది. గతంలో ట్రంప్ కార్యవర్గమే భారత్‌కు జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్సెస్ (జీఎస్‌పీ)ని రద్దు చేశారన్న విషయం మర్చిపోకూడదు. రిపబ్లికన్ నేతలు సారూప్యతల కంటే ప్రయోజనాలను చూస్తారు. భారత్‌కు అదే ఎక్కువ మేలు చేస్తుంది" అని అక్బరుద్దీన్ విశ్లేషించారు. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన వెంటనే ప్రధాని మోదీ ఆయనకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఆయన్ను ఓ అద్భుతమైన వ్యక్తిగా కొనియాడారు. అంతకు ముందే ట్రంప్ విజయం ఖాయం అనుకొంటున్న వేళ మోదీ ఎక్స్‌లో కూడా శుభాకాంక్షలు చెప్పారు. మరోవైపు ప్రచారంలో కూడా ట్రంప్ భారత ప్రధానిని పలు మార్లు పొగడ్తలతో ముంచెత్తారు.

# రాహుల్‌జీ.. నా భర్త గురించి పార్లమెంట్‌లో మాట్లాడండి

## యాసిన్ మాలిక్ భార్య లేఖ



**ఢిల్లీ:** తన భర్తకు న్యాయం చేసేవిషయంలో సహాయం చేయాలని కోరుతూ వేర్పాటువాది యాసిన్ మాలిక్ భార్య ముషాల్ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కి లేఖ రాశారు. పాకిస్థాన్ జాతీయురాలైన ఆమె రాసిన లేఖ చర్చనీయాంశంగా మారింది. దీనిపై బీజేపీ నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి."రాహుల్‌జీ.. యాసిన్ మాలిక్ కు తగిన అవకాశం ఇస్తే, జమ్మూకశ్మీర్‌లో శాంతిని నెలకొల్పడంలో ఒక శక్తిగా మారతాడు. ప్రస్తుతం నా భర్తతో వ్యవహరిస్తోన్న తీరు వేధింపులకు ఏ మాత్రం తీసిపోదు.ఆయనకు న్యాయం చేకూర్చడంలో మీ సహాయాన్ని కోరుతున్నాం" అని ఆ లేఖలో పేర్కొన్నారు. తన భర్త అనారోగ్యంతో బాధపడుతున్నారని, అది తీవ్ర పరిణామాలకు దారితీయకముందే జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ అంశంపై పార్లమెంట్‌లో మాట్లాడాలని అడిగారు. దీనిపై భాజపా స్పందించింది. "తన భర్త గురించి భారత పార్లమెంట్‌లో మాటల్లాడాలంటూ పాకిస్థాన్ మద్దతున్న ఉగ్రవాది మాలిక్ భార్య రాహుల్‌కు లేఖ రాయడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదు" అని విమర్శించింది.

### ఎవరీ ముషాల్..?

ముషాల్ హుస్సేన్ మాలిక్ పాకిస్థాన్ దేశస్థురాలు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసింది. 2009లో యాసిన్‌ను వివాహం చేసుకుంది. అప్పటికి ఆమె వయసు 23 ఏళ్లు కాగా.. యాసిన్‌కు 42 సంవత్సరాలు. ముషాల్‌కు చిత్రకారిణిగానూ పేరుంది. ఆమె గీసిన కొన్ని చిత్రాలు ఎంతో ప్రాచుర్యం పొందాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం ముషాల్ 2014లో రెండుసార్లు భారత్‌కు వచ్చింది. ఆ తర్వాత తన వీసా రెన్యువల్ చేసుకోలేదు. 2019లో యాసిన్ అరెస్టు నేపథ్యంలో మళ్లీ వీసా కోసం దరఖాస్తు చేసుకుంది. వీరికి ఒక కుమార్తె ఉంది.కశ్మీర్ వేర్పాటువాదిగా యాసిన్ మాలిక్ ప్రస్తుతం తిహాడ్ జైలులో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చాడనే ఆరోపణలు నిరూపితం కావడంతో అతడికి శిక్ష పడింది.ముషాల్ గతంలో పాక్ ప్రధానికి ప్రత్యేక సలహాదారుగా పనిచేశారు.

# మాకు ఎలాంటి నోటీసులు అందలేదు: వికీమీడియా



ఢిల్లీ: ఆన్‌లైన్‌లో ఉచితంగా లభించే ఎన్‌సైక్లోపీడియా వికీపీడియాకు కేంద్రం నోటీసులు జారీ చేసినట్లు వార్తలు వెలువడిన విషయం తెలిసిందే. ఈక్రమంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. తమకు భారత ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక నోటీసులు అందలేదని వికీపీడియా మాతృ సంస్థ వికీమీడియా ఫౌండేషన్ పేర్కొంది. ఈమేరకు సంస్థ ప్రతినిధుల్లో ఒకరు ఓ మీడియా సంస్థకు వెల్లడించారు. 'వికీపీడియాలోని ఎడిటింగ్ పద్ధతులు, కంటెంట్‌లోని కచ్చితత్వానికి సంబంధించి భారత ప్రభుత్వం నుంచి వికీమీడియా ఫౌండేషన్‌కు ఎటువంటి నోటీసులు అందలేదు. వికీపీడియా వాలంటీర్లు వారికి తెలిసిన సమాచారాన్ని సైట్‌లో అప్‌లోడ్ చేయరు. విశ్వసనీయ వార్తాసంస్థలు, ప్రముఖ ప్రచురణ సంస్థల నుంచి మాత్రమే సమాచారాన్ని సేకరిస్తారు. అందుకే మా ఆర్టికల్స్‌లోను విశ్వసిస్తారు.ప్రపంచ వ్యాప్తం గా 2 లక్షల మందికి పైగా వాలంటీర్లు మా సైట్‌కు కంటెంట్‌ను అందిస్తున్నారు. అందులో ఎక్కువ మంది భారతీయులే ఉన్నారు. మా సంస్థలోని తటస్థ నిబంధనలను సంపాదకీయులు ఆచరిస్తారు. రాజకీయ నేపథ్యం ఉన్న అనేకమంది వాలంటీర్లు మా సంస్థలో భాగమై ఉన్నారు. ఏ ఆర్టికల్ అయినా విస్తృత సమాచారంతోనే రాస్తాము. ఆ సమాచారానికి సంబంధించిన సోర్సుల వివరాలు కూడా ఆర్టికల్ పేజీల్లో పేర్కొంటాం' అని ప్రతినిధి వివరించారు. ప్రతినెల దాదాపు 850 మిలియన్ల మంది భారతీయులు తమ సైట్‌ను సందర్శిస్తున్నారని ఈసందర్భంగా ఆయన వెల్లడించారు. ప్రస్తుతం వికీపీడియా భారత్‌లో న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటోంది. తప్పుడు, గౌరవానికి భంగం కలిగించేలా కంటెంట్‌ను ప్రచురిస్తోందంటూ ఆరోపణలు ఉన్నాయి. ప్రముఖ వార్తా సంస్థ ఏఎన్ఐ వేసిన దావా విషయంలో ఢిల్లీ హైకోర్టు గతంలో వికీపీడియాపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎవరైనా ఎడిట్ చేసుకొనే సదుపాయం 'ప్రమాదకరం' అని పేర్కొంది. అయితే, చట్టపరమైన మార్గదర్శకాలను అనుసరించే కంటెంట్ క్రియేట్ చేయాలన్న నిబంధన ఉందని వికీపీడియా సమాధానం ఇచ్చింది. ఈ క్రమంలోనే వికీపీడియాలో లభించే సమాచారంలో పక్షపాత ధోరణి, తప్పుడు సమాచారం ఉంటోం దన్న ఆరోపణలపై కేంద్రం

# మరణశిక్షపై ఏఐ లాయర్‌కు ప్రశ్న వేసిన సీజేఐ చంద్రచూడ్



**ఢిల్లీ:** చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ బుధ వారం ఢిల్లీలో నేషనల్ జుడిషియల్ మ్యూ జియంను ప్రారంభించారు.ఆ సమ యం లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు చెందిన లాయర్‌కు ఓ ప్రశ్న వేశారు. ఏఐ లాయర్‌ను ఆయన తన ప్రశ్నతో పరీ క్షించారు. భారత్‌లో మరణశిక్ష రాజ్యాంబద్ధమేనా అని ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు కృత్రిమ మేధకు చెందిన లాయర్ సమా ధానం ఇచ్చారు. అడ్వకేట్ టై కట్టుకుని, కంటి అద్దాలు ధరించిన ఆ ఏఐ లాయర్ మాట్లాడుతూ..అవును, మరణశిక్ష భారత్ లో రాజ్యాంగబద్ధమే అని పేర్కొన్నారు. చాలా అరుదైన కేసుల్లో మాత్రమే ఆ శిక్షను ఖరారు చేస్తారని, చాలా హేయమైన నేరాలకు సుప్రీంకోర్టు ఆ శిక్ష వేస్తుంద న్నారు. ఏఐ లాయర్ ఇచ్చిన సమాధానం తో సీజే చంద్రచూడ్ఆశ్చర్యపోయారు. స్మైల్ ఇస్తూ ఆయన అక్కడ నుంచి కది లారు. సోమవారం నుంచి కొత్త సీజేగా బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ సంజీవ్‌ఖన్నా కూడాకార్యక్రమంలో పాల్గొన్నారు.

# దూకుడే నైజం..
# విజయమే గమ్యం

## తన మార్క్ రాజకీయంతో దూసుకుపోతున్న సీఎం రేవంత్ రెడ్డి





**తెలంగాణలో మంచి వాగ్ధాటి ఉన్న రాజకీయ నేతల్లో రేవంత్ రెడ్డి ఒకరు. జడ్పీటీసీగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఇండిపెండెంట్‌గా చట్టసభలోకి వచ్చిన రేవంత్.. ఆతర్వాత తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలంగాణ ఏర్పాటయ్యాక.. టీడీపీ బలహీనం కావడంతో.. కాంగ్రెస్ పార్టీలో చేరారు.అంతర్గత కలహాలతో మునిగిపోయే దశకు చేరిన పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టి టీపీసీసీ చీఫ్‌గా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించిన ఆయన.. కేసీఆ-ర్‌ను ఢీకొట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగారు. ఆతర్వాత సంవత్సర కాలంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నారు. నేడు రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయన జీవిత, రాజకీయ విశేషాలతో విశ్వంభర వ్యాసం**

### రేవంత్ ప్రస్థానం సాగిందిలా...

ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత జీవితానికి వస్తే.. ఆయన 1969 నవంబరు 8న మహబూబ్‌నగర్ జిల్లా (ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లా)లోని వంగూరు మండలం, కొండారెడ్డిపల్లి గ్రామంలో జన్మించారు. రేవంత్ రెడ్డి వ్యవసాయం చేసే రాజకీయేతర కుటుంబం నుంచి వచ్చారు. అతను హైదరాబాద్‌లోని ఏవీ కాలేజీలో ఆర్ట్స్‌లో బ్యాచిలర్స్ పూర్తిచేశారు, రేవంత్ రెడ్డి చిన్నతనం నుంచే రాజకీయాల పట్ల ఆసక్తి కనబర్చేవారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విద్యార్థిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. తొలుత టీఆర్ఎస్ పార్టీలో పనిచేశారు. 2006లో మిడ్జిల్ మండలం జడ్పీటీసీ సభ్యుడిగా గెలవడం ద్వారా ఆయన రాజకీయాల్లోకి ప్రవేశించారు. మరుసటి ఏడాది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి జరిగిన ఎన్నికల్లో మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల స్థానం నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలుపొందారు. ఎమ్మెల్సీగా ఎన్నికయ్యాక ఆయన తెలుగుదేశం పార్టీలో చేరారు.2009 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి రావులపల్లి గురునాథ రెడ్డిపై గెలుపొందారు. 2014 ఎన్నికల్లోనూ ఆయన కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 201417 మధ్య తెలంగాణ అసెంబ్లీలో టీడీపీ ఫ్లోర్ లీడర్‌గా ఆయన వ్యవహరించారు. తెలుగుదేశం పార్టీలో పని చేసిన సమయంలో ఆయన ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడితో సన్నిహితంగా మెలిగారు. తెలంగాణలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. తప్పనిసరి పరిస్థితుల్లో 2017 అక్టోబర్‌లో టీడీపీకి రాజీనామా చేసిన రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు.2018లో రేవంత్ రెడ్డికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి లభించింది. అదే ఏడాది డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో



కొడంగల్ నుంచి పోటీ చేసిన రేవంత్.. టీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. 2019 మే నెలలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆయన మల్కాజిగిరి నుంచి ఎంపీగా విజయం సాధించారు. టీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర రెడ్డిపై పది వేలకు పైగా ఓట్ల తేడాతో ఆయన గెలుపొందారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో.. టీపీసీసీ పదవికి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాజీనామా చేశారు. దీంతో 2021 జూన్ 26న కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డిని టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించింది. 2021 జులై 7న రేవంత్ టీపీసీసీ పగ్గాలు చేపట్టారు. రేవంత్ రెడ్డికి పీసీసీ పగ్గాలు అప్పగిస్తే.. తమ పదవులకు రాజీనామా చేస్తామని వీహెచ్ లాంటి సీనియర్లు బెదిరించినప్పటికీ.. కాంగ్రెస్ అధినాయకత్వం వారిని బుజ్జగించింది.హాత్ సే హత్ జోడో అభియాన్‌లో భాగంగా రేవంత్ రెడ్డి తెలంగాణవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారు. 2023 ఫిబ్రవరి ఆరో తేదీన మేదారం నుంచి రేవంత్ పాదయాత్ర మొదలుపెట్టారు. అంతకు ముందు కేంద్రం తీసుకొచ్చిన సాగు చట్టాలకు వ్యతిరేకంగా.. 2021లో పది రోజులపాటు 'రైతు భరోసా యాత్ర' పేరిట రేవంత్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. 2023 చివర్లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో.. పార్టీ అధిష్టానం రేవంత్ రెడ్డికే సీఎం పగ్గాలు అప్పగించింది. క్లిష్ట పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపిన రేవంత్.. 2023 ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు.



### రేవంత్ రెడ్డి ఫోకస్డ్ మ్యాన్..

"రేవంత్ సమయం వృధా చేయడు. ఆయన ఫోకస్డ్ మ్యాన్'' వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు రేవంత్ తీవ్రశ్రమ చేశారు. ''జలయజ్ఞం స్కాంలో జరిగిన అవకతవకలపై రేవంత్ విస్తృతంగా పరిశోధనలు చేశారు. ఇది అతనికి చంద్రబాబుకు దగ్గరయ్యేలా చేసింది. ఆతర్వాత రేవంత్ చంద్రబాబు విధేయతతో ప్రదర్శించేవారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత రేవంత్ తెలంగాణకు టీడీపీ నుంచి సీఎం అయ్యే అవకాశం వస్తుందని భావించాడు. కానీ, ఆ విషయాన్ని అంత సీరియస్ గా తీసుకోలేదు. ఓటుకు నోటు కేసులో కేసీఆర్ రేవంత్ ను జైలుకు పంపిన తర్వాత
కేసీఆర్‌ను గద్దె దించి సీఎం కావాలనే పట్టుదల ఆయన అరెస్టు తర్వాత మరింత బలపడింది. అప్పుడే కేసీఆర్ కుటుంబాన్ని ఎదుర్కోవాలని నిర్ణయించుకున్నారు'' ఓటుకు నోటు కేసులో జైలుకెళ్లి విడుదలైన తర్వాత 2015లో చర్లపల్లి జైలు వెలుపల రేవంత్ చేసిన ఆకస్మిక బహిరంగ ప్రసంగంలో ఈ భావోద్వేగం ప్రతిబింబించింది.ఆ తర్వాత కొన్నేళ్లకే తెలంగాణలో టీడీపీ అస్తిత్వాన్ని కోల్పోయింది. అదే సమయంలో అప్పుడు తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి కేసీఆర్ లాంటి రాజకీయ దిగ్గజాన్ని ఎదుర్కోలేకపోయాడు. ఆసమయంలో తెలంగాణలో టీడీపీ దిగజారుతున్న స్థితిని గ్రహించిన రేవంత్ 2017లో కాంగ్రెస్‌లో చేరి.. కేసీఆర్‌ను ఎదుర్కోవడంలో తనకు మాత్రమే సత్తా ఉందని జాతీయ కాంగ్రెస్ అధిష్టానానికి దృష్టికి వెళ్లేలా చేయగలిగాడు. తన ఘాటైన పదజాలంతో తరచుగా పరుష పదజాలంతో స్వయంగా గొప్ప వక్త అయిన కేసీఆర్‌పై ఎవరైనా తలపడగలిగితే అది తానేనని నిరూపించారు.ఐదేళ్లలోనే పార్టీ పగ్గాలు చేపట్టి పార్టీలో తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. భారత్ జోడో యాత్రలో భారీ జనసమీకరణ చేసి రేవంత్ రాహుల్ గాంధీ దృష్టిలో పడ్డాడు. చురుకైన రాజకీయ నాయకుడిగా కనిపించాడు. భారత్ జోడో యాత్రలో ఆయన ఫోటోలు పాటలు ప్రముఖంగా ప్రదర్శించబడేలా చూసుకున్నాడు., ఇది పార్టీలో అతని ఆధిపత్యాన్ని స్పష్టం చేసింది. పార్టీలో అతినికి ఎదురులేకుండా చేసింది.

### రేవంత్ రెడ్డిని ఇరుకున పెడుతున్న సొంత పార్టీ నేతలు..

తెలంగాణలో రాక రాక వచ్చిన అధికారం.. అనేక ఆశలు, హామీలతో చేపట్టిన అధికారం..సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంగా సాగుతున్న కాంగ్రెస్ పార్టీ పరిపాలన. అంతా బాగానే ఉంది. విపక్షాల దూకుడుకు.. అడ్డుకట్ట వేస్తూ.. మాటల యుద్ధాన్ని, అభివృద్ధి పథాన్ని కూడా కొనసాగిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. అయితే.. సొంత పార్టీ నాయకుల నుంచి వస్తున్న ఈటెల్లాంటి మాటలు.. పదునైన విమర్శలు ఇప్పుడు రేవంత్‌రెడ్డికి ఇబ్బందిగా మారాయని చెప్పడంలో సందేహం లేదు. అంతేకాకుండా ప్రభుత్వపరంగా తీసుకున్న నిర్ణయాలు, కొందరు పార్టీ నేతలు చేసిన చర్యలు రేవంత్ రెడ్డిని ఇరకాటంలో పడేస్తున్నాయి.

మాజీ మంత్రి, సీనియర్ నేత జీవన్ రెడ్డి.. ఇటీవల కాలంలో ఫిరాయింపులను తప్పుపడుతున్నారు. ఆయన ఫిరాయింపులను పక్కాగా తప్పని చెబుతున్నారు. రొడ్డెక్కినిరసనలు కూడా చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కేసీఆర్‌ని ఆదర్శంగా తీసుకోవాలా? అని ప్రశ్నలు సంధిస్తున్నారు.ఇక, హైడ్రా విషయంలో ప్రతిపక్షాలు ఎలానూ నిత్యం విమర్శలతో రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. అయితే.. ఈ విషయంలో తాను కూడా తగుదునమ్మా.. అంటూ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ హైడ్రా, మూసీ విషయంలో తీవ్ర వ్యాఖ్యలే చేశారు. ఒకవైపు మూసీ బాధితులను ఆదుకుంటామని సర్కారే చెబుతున్నా..ప్రతిపక్ష నాయకుడికి పరాకాష్టగా మారిన యాష్కీ.. తానే అండగా ఉంటానని.. న్యాయం చేపిస్తానని చెబుతూ.. సర్కారును, ముఖ్యమంత్రిని కూడా ఇరకాటంలోకి నెడుతున్నారు.మంత్రి కొండా సురేఖ కూడా ప్రభుత్వాన్ని బద్నాం చేసేలానే వ్యవహరించారు. అక్కినేని కుటుంబాన్ని టార్గెట్ చేయడం దరిమిలా.. ఆమె కంటే కూడా సర్కారుపైనే పెద్ద ఎత్తున విమర్శలు రావడం గమనార్హం. అదేసమయంలో తీన్మార్ మల్లన్న నిన్న కాక మొన్న పార్టీలోకి వచ్చి.. ఎమ్మెల్సీ అయిన విషయం తెలిసిందే. అయితే.. ఆయన కూడా భావ ప్రకటనా స్వేచ్ఛకు అలవాటు పడినట్టుగా ఉన్నారు. దీంతో ఆయన కూడా.. సర్కారును ఇబ్బంది పెట్టేలానే వ్యవహరిస్తున్నారు."రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ నుంచి చివరి రెడ్డి ముఖ్యమంత్రి'' అని వ్యాఖ్యానించారు.

-పోతుగంటి వెంకటరమణ
బ్యూరో చీఫ్, విశ్వంభర దినపత్రిక,
సెల్: 6304475133

## పట్టువస్త్రంపై రేవంత్‌రెడ్డి ముఖచిత్రం

### పుట్టినరోజు సందర్భంగా చేనేత కార్మికుడి కానుక

విశ్వంభర, సిరిసిల్ల: ప్రధాన మంత్రి చేత ప్రశంసలు అందుకున్న సిరిసిల్ల చేనేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ మరో అద్భుతం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన ముఖచిత్రం వచ్చేలా పట్టు వస్త్రాన్ని రూపొందించారు. దాదాపు ఐదు రోజులపాటు శ్రమించి తయారు చేశారు. దీని పొడవు 32 ఇంచులు వెడల్పు 47 ఇంచులు. ఈ ముఖచిత్రాన్ని తయారు చేయడానికి రూ. 20 వేల వరకు ఖర్చు వచ్చిందని హరిప్రసాద్ తెలిపారు. నవంబర్ 8న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అవకాశం కల్పిస్తే ఈ పట్టు వస్త్రాన్ని సీఎంకు కానుకగా అందిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.





పూరీ బీచ్‌లో సీఎం రేవంత్ సైకత శిల్పం





## రేవంత్ సాహసోపేత నిర్ణయాలు..



జీన్స్‌ప్యాంట్.. బ్రాండెడ్ షర్ట్. రేవంత్ రెడ్డి ఆహార్యం చాలా సింపుల్ గా ఉంటుంది. నడకలోనూ, నడతలోనూ కూడా చాలా సింపుల్‌గా ఉండే మనిషి. ఆర్భాటాలకూ, భేషజాలకూ దూరంగా ఉంటారు. ఇట్టే పదిమందిలోనూ కలిసిపోయే తత్వం ఆయనది. ముఖ్యమంత్రి అయ్యాక కూడా ఆయన పద్ధతిలో మార్పేమీ రాలేదు. సీఎం బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే ప్రజాభవన్ లో జరిగిన ప్రజా దర్బారులో జనంతో కలసిపోయి,వారిసమస్యలు వింటూ, వారిని ఓదారుస్తూ, ధైర్యం చెప్పారు. యశోదా ఆస్పత్రిలో కేసీఆర్ ను పరామర్శించడానికి వెళ్తుంటే, పక్కనుంచి ఎవరో మహిళ 'అన్నా' అని పిలవడంతో గిరుక్కున వెనక్కి తిరిగి, ఆమె వద్దకు వెళ్లారు. ఆమెకు ఏం కావాలో అడిగి తెలుసుకున్నారు.

తాను కాన్వాయ్ లో వెళ్తున్నప్పుడు తన కోసం ట్రాఫిక్‌ను ఇబ్బంది పెట్టొద్దని ఆయన అధికారులకు ఆదేశాలు చేశారు. ముఖ్యమంత్రి అయిన రెండు, మూడు రోజుల్లోనే రేవంత్ తీసుకున్న నిర్ణయాలను చూస్తే ఎక్కడ నెగ్గాలో, ఎక్కడ తగ్గాలో ఆయనకు బాగా తెలుసుననే అనిపిస్తుంది. తాను ప్రమాణస్వీకారం చేసే లోపలే పంతం కొద్దీ ప్రగతి భవన్‌కు ముందు ఉన్న ఇనుప కంచెలను పగలగొట్టించి, దాన్ని ప్రజా భవన్‌గా ప్రకటించారు. అన్నట్టే సరిగ్గా తాను ప్రమాణ స్వీకారం చేసే సమయానికి ప్రగతి భవన్‌కు 'విముక్తి' కల్పించారు. మరో మూడు రోజుల తర్వాత ఆయన తీసుకున్న మరో నిర్ణయం చాలామందిని ఆశ్చర్యపరచింది. తుంటి ఎముకకు శస్త్ర చికిత్స చేయిచుకున్న కేసీఆర్ ను రేవంత్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఒక సిఎంగా రేవంత్ తీసుకున్న ఈ నిర్ణయం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. రాజకీయ విశ్లేషకులు, సీనియర్ రాజకీయవేత్తలు సైతం రేవంత్ నిర్ణయాన్ని స్వాగతించారు. గోరటి వెంకన్న వంటివారు కూడా ఇది సత్సంప్రదాయమంటూ ప్రశంసించడం గమనార్హం. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తేవాలంటే కేంద్ర సహకారం తప్పనిసరి. అందుకనే రేవంత్



భేషజాలకు పోకుండా ... కిషన్ రెడ్డికి స్వయంగా ఫోన్ చేసి, ప్రధాని మోదీని కలిసేందుకు సహకరించవలసిందిగా కోరారు. ఫార్మాసిటీ విషయంలోనూ పొరబాటు సరిదిద్దుకోవడంలో రేవంత్ ఏమాత్రం వెనుకాడలేదు. ఫార్మాసిటీని రద్దు చేసి, ఆ భూముల్లో మెగా టౌన్ షిప్పులు నిర్మిస్తామని రేవంత్ అధికారంలోకి వచ్చిన వారం రోజులకే ప్రకటించారు.అయితే ఫార్మాసిటీ కోసం గత ప్రభుత్వం వేలాది ఎకరాల భూ సేకరణ జరిపింది. కొన్ని ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఇప్పటికే పరిశ్రమలు ప్రారంభించాయి. పైగా ఫార్మాసిటీని నమ్ముకుని అనేక రియల్ ఎస్టేట్ సంస్థలు కోట్లాది రూపాయల వ్యాపారం సాగిస్తున్నాయి. ఫార్మాసిటీ రద్దయితే, రియల్ ఎస్టేట్ రంగానికి తీరని నష్టం వాటిల్లుతుంది. దీనిని గ్రహించిన ముఖ్యమంత్రి.. ఫార్మాసిటీని రద్దు చేయడం లేదని ఆ తర్వాత ప్రకటించారు. అవుటర్ రింగు రోడ్డు, రీజనల్ రింగు రోడ్డు మధ్య ఫార్మా సిటీని విడతల వారీగా జీరో కాలుష్యంతో క్లస్టర్లుగా ఏర్పాటు చేస్తామన్నారు. దాంతో మళ్లీ రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంది. పదవులు, నామినేటెడ్ పోస్టుల భర్తీలో తనవాళ్లంటూ ఎవరూ ఉండరనీ, తన అనుయాయులకు పదవులు ఇవ్వబోననీ తెగేసి చెప్పారు. దీనిద్వారా పదవుల భర్తీలో అర్హతలకే పెద్దపీట వేస్తామని చెప్పకనే చెప్పారు.సకాలంలో జీతాలు అందక ప్రభుత్వోద్యోగులు, పెన్షనర్లు ఇబ్బంది పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలోనే జీతాల చెల్లింపును గాడిన పెట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. జనవరి నెల ఒకటిన ఇవ్వవలసిన జీతాల చెల్లింపును నాలుగో తేదీనాటికి ముగించడం గమనార్హం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఒకటో తేదీనే జీతాలను చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈమేరకు కాస్త అటూ ఇటూగా మొదటి నెలలోనే ప్రభుత్వం తాను ఇచ్చిన హామీని నెరవేర్చారు. ఆతర్వాత ఆరు హామీలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. రైతులకు రూ.2లక్షలవరకు రుణమాఫీ చేశారు. ఆతర్వాత హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెరువులను, కుంటలను కాపాడేందుకు ఆయన మరో కీలక వ్యవస్థకు రూపకల్పన చేశారు. అక్రమ కట్టడాల కూల్చివేయడమే లక్ష్యంగా హైడ్రాకు పురుడు పోశారు. దానికి సీనియర్ ఐపీఎస్‌ను కమిషనర్‌గా నియమించారు. చెరువులను ఆక్రమించి.. ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా వెలిసిన కట్టడాలను కూల్చడమే ఈ హైడ్రా ప్రధాన ఉద్దేశం.హైడ్రాకు రూపుకల్పన చేయడమే తరువాయి.. ఆ తరువాతి రోజు నుంచే తన కార్యకలాపాలను ప్రారంభించింది. అక్రమ కట్టడాలను కూల్చివేసింది. మన పార్టీ, వేరే పార్టీ అని తేడా లేకుండా.. పేద, పెద్ద అనే భేదాలు లేకుండా.. కూల్చివేతలు చేసింది. అయితే.. దీనిపై బీఆర్ఎస్, బీజేపీ నేతలు విమర్శలు చేసినా.. హైదరాబాద్‌ను మరో బుల్డోజర్ నగరంగా మారుస్తున్నారంటూ కేటీఆర్ ఏకంగా కాంగ్రెస్ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లారు. కానీ.. హైకమాండ్ నుంచి కూడా రేవంత్‌కే సపోర్టు లభించింది. చెరువులను కాపాడుకోవాలని, కుంటలను సంరక్షించాలని అక్రమ కట్టడాలను కూల్చి మళ్లీ పాత చెరువులకు ప్రాణం పోసేందుకు నడుం బిగించారు. అలాగే మూసి ని హైదరాబాద్‌లో సంస్కరిస్తే.. వర్షాకాలంలో ఓ పెద్ద ముప్పు తప్పినట్లేనని భావించారు. అందుకే మూసి ప్రాజెక్టును పునరుజ్జీవనాన్ని కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.పుట్టిన రోజు సందర్భంగా నేడు యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని సంగెం నుంచి రెండున్నర కిలోమీటర్లు మూసీ పునరుజ్జీవ పాదయాత్ర చేయనున్నారు.



Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com



శ్రీమతి కల్వ సుజాత గుప్త గారికి
(తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్‌పర్సన్‌గా
పదవీ బాధ్యతలు స్వీకరిస్తు)
కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా
హార్ధిక శుభాకాంక్షలు
CONGRATULATIONS
Sujatha Garu
AVOPA BANKMEN CHAPTER
Hyderabad
ABC




NOV 8
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ॥ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
హృదయపుర్వక జన్మదిన
శుభాకాంక్షలు
ఆర్యవైశ్య కార్పోరేషన్ కార్యాలయ ప్రారంభోత్సవం
సందర్భంగా ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మెన్
శ్రీమతి కల్వ సుజాత గారికి
హార్ధిక శుభాకాంక్షలు
ఉప్పల శ్రవణ్ గుప్త
ఉప్పల శివరామ్ గుప్త
ఆకుల రమాకాంత్ గుప్త
ప్రధాన కార్యదర్శి
కర్మన్‌ఘాట్ ఆర్యవైశ్య సంఘం
SRI KAVYA SANITATIONS, Champapet




NOV 8
10 ఏండ్ల తెలంగాణ ప్రస్థానంలో
తొలికని, తెలికని ఏకైక నాయకుడు
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
హృదయపూర్వక జన్మదిన
శుభాకాంక్షలు
LEADER
Happy Birthday
దాము మహేందర్ యాదవ్
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు




NOV 8
మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో
ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పరచిన
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ॥ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
హృదయపుర్వక జన్మదిన
శుభాకాంక్షలు
ఆర్యవైశ్య కార్పోరేషన్ కార్యాలయ ప్రారంభోత్సవం
సందర్భంగా చైర్మెన్ శ్రీమతి కల్వ సుజాత గారికి
హార్ధిక శుభాకాంక్షలు
DALL MILLERS ASSOCIATION TSDMA TELANGANA STATE
వి. వెంకన్నబాబు
చైర్‌పర్సన్
కె. శ్రీనివాస రావు
అధ్యక్షుడు
టి. ప్రవీణ్ కుమార్
ఉపాధ్యక్షుడు
శ్రీధర్ బిక్కుమాండ్ల
ప్రధాన కార్యదర్శి
అభిషేక్ అగర్వాల్
కోశాధికారి
కె. వీరేందర్
1వ ఉపాధ్యక్షుడు
TELANGANA STATE DALL MILLERS ASSOCIATION


గౌ॥శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
(రాష్ట్ర ముఖ్యమంత్రి)
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీమతి కల్వ సుజాత గుప్త గారికి
మొట్టమొదటి తొలి మహిళ
(తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్‌పర్సన్ గా పదవి భద్యతలు స్వీకరిస్తు)
కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా
తేది: 08-11-2024 ఆర్యభవన్
శ్రీ తోపాజి హరిష్ గుప్త
సంగారెడ్డి పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు
శ్రీ తోపాజి అనంతక్రిష్ణ గుప్త
వాసవి మాత ఆలయ కమిటి చైర్మన్
మాజి ఉమ్మడి మెదక్ జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్
తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహసభ ఉపాధ్యక్షలు


NOV
8
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ॥ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
హృదయపుర్వక జన్మదిన
శుభాకాంక్షలు
ఆర్యవైశ్య కార్పోరేషన్ కార్యాలయ ప్రారంభోత్సవం
సందర్భంగా ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మైన్
శ్రీమతి కల్వ సుజాత గారికి
హార్ధిక శుభాకాంక్షలు
తెలంగాణ వైశ్య డ్రైవర్స్
అసోసియేషన్
ఉప్పల శ్రవణ్ గుప్త
రాష్ట్ర అధ్యక్షుడు


NOV
8
లక్ష్య సాధన ధ్యేయంగా,
నమ్మిన సిద్ధాంతం కోసం ముందుకెళ్తున్న
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ. ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
హృదయపూర్వక జన్మదిన
శుభాకాంక్షలు
బద్దం భీమ్ రెడ్డి
ఉపాధ్యక్షులు - కాంగ్రెస్ పార్టీ, రంగారెడ్డి జిల్లా


Happy Birthday
నీ ఆశయాలకు తిరుగులేదు...
నీ ఆలోచనలకు ఎదురులేదు...
నీ మాటలకు మౌనం లేదు...
జనం మెచ్చిన జననేత
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ॥ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
హృదయపూర్వక జన్మదిన
శుభాకాంక్షలు
LEADER
Happy Birthday
పోసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి
చైర్మన్ - అపోలో మెడికల్ అకాడమీ
APOLO MEDICAL ACADEMY
(NEET LONG TERM, INTENSIVE & SHORT TERM)
Contact: 8885279256, 9505604576
Metro Pillar No.1555, 8-14&16, Pochamma Temple Lane, Hanumannagar, Chaitanyapuri, Hyderabad, 500060. T.G.



HAPPY BIRTHDAY
CM Revanth Reddy Garu
అపర భగీరధుడు, కారణ జన్ముడు జన హృదయ నేత
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
మొగుళ్ళ రాజి రెడ్డి
TELANGANA INTUC - VICE PRESIDENT
TPCC - అధికార ప్రతినిధి, HWW&SKU - అధ్యక్షులు
mogullarajireddy.in
www.mogullarajireddy.in
MogullaRajiReddy